
# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

గురువారం 29, ఫిబ్రవరి 2024 16 పేజీలు



- కమిటీల ఏర్పాటుకు ప్రభుత్వం కసరత్తు, ఖరారైన రిజర్వేషన్లు..
- త్వరలో కొత్త పాలకవర్గాలు
- పదవుల కోసం పోటాపోటీ
- 'వరంగల్' కోసం పలువురి ప్రయత్నాలు

వివరాలు 2లో..

# మార్కెట్ పీఠంపై... గురి

*ప్రభాతవార్త, వరంగల్ :*

వ్యవసాయ మార్కెట్లకు పాలకవర్గాలను నియమించేందుకు ప్రభుత్వం కసరత్తు ప్రారంభించింది. వరంగల్ ఉమ్మడి జిల్లాలోని మార్కెట్లకు త్వరలో చైర్మన్లు, వైస్ చైర్మన్లు, కమిటీ సభ్యులను నియమించనున్నారు. ఇటీవల వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యవసాయ మార్కెట్లకు త్వరలో పాలకవర్గాలను ప్రకటిస్తామని వెల్లడించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఉమ్మడి జిల్లాలోని 17 మార్కెట్లకు ప్రభుత్వం రిజర్వేషన్లు ప్రకటించింది. దీంతో పాలక వర్గాలకు సారథ్యం వహించే చైర్మన్ పదవుల కోసం అధికార పార్టీల్లో పోటాపోటీ నెలకొంది. స్థానిక కాంగ్రెస్ పార్టీ నేతలను ప్రసన్నం చేసుకుంటూనే జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఆశీస్సులతో మార్కెట్ కమిటీ పీఠం దక్కించుకునేలా పావులు కదుపుతున్నారు.

**కాంగ్రెస్ నేతల ప్రయత్నాలు...**

మార్కెట్ కమిటీ చైర్మన్ కోసం కాంగ్రెస్ నేతలు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. ప్రభుత్వం ఒక్కొక్కటిగా పాలకవర్గాలను నియమించడంతో



## సీఎం రేవంత్ వాఖ్యలపై...

8లో..

# కడియం ఫైర్

*ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:*

చేవెళ్ల సభలో సీఎం రేవంత్‌రెడ్డి వాఖ్యలపై ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఫైర్ అయ్యారు. హనుమకొండలోని అయన స్వగృశంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కడియం మాట్లాడుతూ కేటీఆర్‌పై సీఎం రేవంత్‌రెడ్డి మాటలు జిగుపసాకారంగా ఉన్నాయన్నారు. ఒక ముఖ్యమంత్రిని అనే సోయి మరిచి మాట్లాడుతున్నాడని, రేవంత్‌రెడ్డి వాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఆరు గ్యారంటీలను అమలు చేయలేక ప్రతిపక్షాలపై దాడి చేస్తున్నారని అన్నారు. మగాడివి అయితే ఒక్క ఎంపి సీటు గెలువు అని ఒక ముఖ్యమంత్రి మాట్లాడటం సిగ్గు చేటని, మల్కాజిగిరి ఎంపిగా ఉన్న నువ్వు ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలలో ఒక్క సీటు కూడా ఎందుకు గెలిపించుకోలేదని ప్రశ్నించారు. రాజకీయాలలో

# తరగని భక్తులు, తనివితీర.. మొక్కులు



వివరాలు 2లో..

- -మహాజాతర అనంతరం తరగకుండా వస్తున్న భక్తజనం
- -కిటకిటలాడుతున్న గద్దెలు, జాతర పరిసరాలు
- -తిరుగుపండుగకు సైతం నడుస్తున్న ఆర్టీసీ ప్రత్యేక బస్సులు
- -భక్తులతో జాతర రోడ్లన్ని నిండిన వైనం
- -త్రాగునీటి కోసం దాహంతో అల్లాడిపోతున్న జనం ..
- -అద్దం పడుతున్న అధికారుల నిర్లక్ష్యపు వ్యవహారం

*మేడారం, ప్రభాతవార్త :*

మహాజాతర ముగిసినప్పటికి తిరుగు పండుగకు తరగని భక్తులు తరలి వస్తున్నారు. భక్తుల మొక్కులు తనివితీరని విధంగా ఉన్నాయి. లక్షలాది మంది భక్తులు వస్తున్నారు. గద్దెల నిండా కిటకిటలాడుతున్న గద్దెల ప్రాంతమే కాకుండా రోడ్లన్ని భక్తులతో నిండిపోతున్నాయి. చిలకలగుట్ట, ఐటిడిఏ క్యాంపు కార్యాలయం, జంపన్నవాగు ఆర్టీసీ బస్టాండ్, రోడ్లన్ని భక్తులతో కిక్కిరిసిపోతున్నాయి. కోట్లాది మంది భక్తులు మహాజాతరకు వచ్చినప్పటికి ఆ జాతర అనంతరం తిరుగు పండుగకు కూడా తరగతి విధంగా రావడం గమనార్హంగా ఉందంటున్నారు. గతంలో మునుపెన్నడూ లేని విధంగా లక్షలాది మంది

# పరకాలలో.... పొలిటికల్ వార్

- -బీఆర్ఎస్ వర్సెస్ కాంగ్రెస్
- -చల్లా అనుచరులు చేసిన పాపాలకు పరిహారమా...?
- -పార్టీల మధ్య పావులుగా పోలీసులు... మారుతున్నారా?

9లో..



*ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:*

చారిత్రాత్మకమైన ఓరుగల్లు ఉమ్మడి జిల్లాలో పోరాటాల గడ్డ అయిన పరకాల నియోజకవర్గానికి ఒక ప్రత్యేకత ఉంది. విభిన్నమైన ఈ పరకాల నియోజకవర్గంలో గతం నుండి పార్టీల మధ్య పచ్చిగడ్డి వేస్తే బగ్గుమంటున్న విషయం విధీతమే. గత

# మార్కెట్ పీఠంపై గురి

మొదటి పేజీ తరువాయి :

ఆశావహులు ప్రయత్నం చేస్తున్నారు. ప్రస్తుతం ఉమ్మడి జిల్లాలో 12 నియోజకవర్గాల్లో 10 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఉన్నారు. వారి ద్వారా ఎవరికి వారు ప్రయత్నాలు చేస్తున్నారు. ఎన్నికల్లో పార్టీ కోసం పనిచేసిన వారివైపు ఎక్కువగా మొగ్గు చూపుతున్నట్లు తెలిసింది. చాలా మంది తమ కష్టానికి ఫలితంగా మార్కెట్ చైర్మన్ పదవి వస్తుందనే నమ్మకంతో ఉన్నారు. అయితే పార్లమెంట్ ఎన్నికల కోడ్ వచ్చేలోపే వ్యవసాయ మార్కెట్ కమిటీలకు పాలకవర్గాలకు నియమించేందుకు ముమ్మరంగా ప్రయత్నాలు సాగుతున్నారు.

**ఇప్పటి నుంచే మంతనాలు..**

2108 సంవత్సరంలో నిర్ణయించిన రోస్టర్ ప్రకారం రిజర్వేషన్ ఎవరికి వరిస్తుందనేది ముందే ఖరారైంది. దీంతో ఆశావాహులు పదవులపై కన్నేశారు. అయితే నూతనంగా కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరడంతో అధికార పార్టీ ద్వితీయశ్రేణి నాయకులు తమకే ప్రాధాన్యం దక్కుతుందనే ధీమాతో ఉన్నారు. ఇప్పటికే కొందరు నాయకులు ఎమ్మెల్యేలు, సీనియర్ నేతల చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ పైరవీలు మొదలు పెట్టారు.

**అర్హత ఇది..**

ప్రతీ మార్కెట్ కమిటీకి 18 మంది సభ్యులతో పాకలవర్గం ఏర్పాటవుతుంది. ఇందులో 12 మంది రైతులుంటారు. మార్కెట్ కమిటీ పరిధిలోని సన్నకారు రైతులు, ఇతర వ్యవసాయోత్పత్తిదారులు, పశుగణం, పశుగణ ఉత్పత్తిదారులు అర్హులు. వీరిలో కనీసం ఐదుగురు సభ్యులు ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలు ఉండాలి. కమిటీలో లైసెన్స్ పొందిన వ్యాపారులు ఇద్దరు ఉండాలి. నలుగురు ఎక్స్అఫీషియో సభ్యులుగా మార్కెట్ పరిధిలోని పీఏసీఎస్/ సహకార మార్కెటింగ్ శాఖ అధికారి ఒకరు.. జిల్లా వ్యవసాయ/ఉద్యాన/ పశుసంవర్ధక/ మత్స్యశాఖ అధికారుల్లో ఒక సభ్యుడు.. మార్కెట్ పరిధిలోని మేయర్/ మునిసిపల్ చైర్పర్సన్ లేదా గ్రామ సర్పంచుల్లో ఒకరు ఉంటారు. మార్కెట్ కమిటీ చైర్మన్ను 12 మంది రైతుల నుంచి ఒకరిని నియమిస్తారు. వైస్ చైర్మన్ను లైసెన్స్ ట్రేడర్స్ సభ్యుల నుంచి లేదా రైతు సభ్యుల నుంచి నియమిస్తారు.

**రిజర్వేషన్లు ఇలా..**

ఉమ్మడి జిల్లాలోని 17 మార్కెట్ల రిజర్వేషన్ వివరాలు ఇలా ఉన్నాయి. వరంగల్ జిల్లాలోని ఏనుమాములు(వరంగల్)- ఎస్సీ మహిళ, నర్సంపేట- బీసీ, నెక్కొండ-ఓసీ, వర్ధన్నపేట-ఎస్సీ, హనుమకొండ జిల్లాలోని పరకాల -ఓసీ, ఆత్మకూరు- ఓసీ మహిళ, ములుగు జిల్లాలోని ములుగు- ఎస్టీ, భూపాలపల్లి-బీసీ జనరల్, చిట్యాల-ఓసీ మహిళ, మహబూ బాబాద్ జిల్లాలోని మహబూబాబాద్-ఎస్టీ, కేసముద్రం-ఓసీ, తొర్రూరు- ఓసీ, జనగామ జిల్లాలోని జనగామ-బీసీ జనరల్, స్టేషన్ ఘన్పూర్-ఓసీ జనరల్, కొడకండ్ల-ఎస్సీ మహిళ, పాలకుర్తి-ఓసీ జనరల్.

**వరంగల్ చైర్పర్సన్ గిరి ఎవరికో ?**

ఆసియాలోనే అతిపెద్ద మార్కెట్ వరంగల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ పదవి ఎవరిని వరిస్తుందన్నదే ఆసక్తికరంగా మారుతోంది. స్థానిక ఎమ్మెల్యే నాగరాజు, స్థానిక మంత్రి కొండా సురేఖ, ఇన్చార్జి మంత్రి శ్రీనివాస్రెడ్డి ఆశీస్సులు ఎవరికి దక్కుతాయనే ఉత్కంఠ కొనసాగుతుంది. చైర్పర్సన్ రేసులో పలువురు ఆశావాహులు ఉన్నట్లు తెలుస్తోంది. పది ఏళ్ల నుంచి పార్టీ అభివృద్ధి కోసం పనిచేసిన నాయకులు ఆశతో ఎదురు చూస్తున్నారు. ఎట్టి పరిస్థితులో ప్యారాచూట్ నాయకులు ఇవ్వద్దొని కోరుతున్నారు.

# ప్రమాదంలో ప్రజారోగ్యం

## -పెరుగుతున్న ప్లాస్టిక్ వినియోగం
## -జనం నిర్లక్ష్యం
## -అధికారుల అలసత్వం

పరకాల- ప్రభాతవార్త



ప్లాస్టిక్ వినియోగం విపరీతంగా పెరిగి పోవడం వల్ల పర్యావరణ పరిరక్షణకు విఘాతం కలిగే ప్రమాదం ఉందని పలువురు పర్యా వరణ ప్రేమికులు, శాస్త్ర వేత్తలు హెచ్చరిస్తున్ననఆనరు. ఈ వస్తువు కొనుగోలు చేసినా ప్లాస్టిక్ కవర్లలో పెట్టి వ్యాపారులు ఇస్తున్నారు. డివిజన్లో ప్రతి గ్రామం లోని హోటళ్లు, కూరగాయాల దుకాణాలు, కిరాణా షాపులు, పండ్ల వ్యాపారాలు, మాంసం దుకాణాల్లో ప్లాస్టిక్ కవర్లు విచ్చలవిడిగా దొరుకు తున్నాయి. వినియోగదారులు ప్లాస్టిక్ కవర్లను వినియోగించి వాటిని ఒక్కడ పడితే అక్కడ పడేయడంతో అవి ఎగిరి డ్రైనేజీలలోకి చేరు తున్నాయి. దీంతో పరిసరాలు పరిశుభ్రంగా మారిపోతుండడంతో పాటు డ్రైనేజీల్లో కవర్లు, పేరుకుపోయి మురుగు నీరు మందుకు కదలలేని పరిస్థితి నెలకొంది.

**పశువులకు ప్రాణహానిగా....**

ప్లాస్టిక్ కవర్లలో తినుబండారాలు ఉండటంతో పశువులు ఆహారంతో పాటు ప్లాస్టిక్ను తినడంతో అనారోగ్యానికి గురికావడంతో పాటు మరికొన్ని మృత్యువాత పడుతున్నాయి. 40 మైక్రాన్లు దాటిన పాలిథిన్ కవర్లను వ్యాపారులు వినియోగదారులు వినియోగించరాదని ప్రభుత్వం నిబంధనలు విధించినా ఎవరు పట్టించుకోవడం లేదు.

**అధికారుల అలసత్వం....**

అధికారులు అలసత్వం వహించడంతో ప్రజలకు అవగాహన లోపం ఏర్పడుతోందని, మొత్తం మీద ప్లాస్టిక్ నిషేధ ప్రక్రియ మొక్కుబడిగా సాగుతోందని పలువురు విమర్శిస్తున్నారు. గ్రామ పంచాయతీల్లో చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారే కాని పంచాయతీ సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. కానీ కాల్చివేసేందుకు అవసరమైన పరికరాలు సమకూర్చుకోకపోవడంతో ప్లాస్టిక్ను పక్కకు పడేస్తున్నారు. ప్రజారోగ్యానికి పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టిక్పై నిషేధం అమలయ్యేలా అధికారులు చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

# తరగని భక్తులు, తనివితీర మొక్కులు

మొదటి పేజీ తరువాయి :

రావడాన్ని చూస్తే ఇంకా భక్తులు రాక కొనసాగే విధంగా ఉందంటున్నారు. తిరుగువారం పండుగ కూడా వాహనాలలో వచ్చిన భక్తులతో రోడ్లన్ని నిండుకున్నాయి.

**-అధికారులు ఇటువైపు కన్నెత్తి చూసిన దాఖలాలు లేవు**

మహాజాతర ముగిసినప్పటికి తిరుగుపండుగ నాడు కూడా లక్షలాది మంది భక్తులు తరలి వచ్చారు. భక్తుల రద్దీ పెరిగిందని తెలిసినప్పటికి అధికారులు ఇటువైపు కన్నెత్తి చూడకపోవడం నిర్లక్ష్యబావకంగా ఉందంటు న్నారు. త్రాగునీరు లేక భక్తులందరూ అల్లాడిపోయారు. అంతే కాకుండా సౌకర్యాలు మాట వైపున అధికారులు చూడకపోవడం విడ్డూరంగా ఉందంటు న్నారు. మహాజాతరలో కొసమెరుపుగా వచ్చారనే ఆరోపణలు ఉన్నాయి. తిరుగుపండుగ రోజున అధికారులు రావడం కష్టమేనని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారుల తీరు చూస్తే మహాజాతరలోనే నిర్లక్ష్యంగా చూశారు.



ఈ వ్యవహారం వెలుగు చూడకపోవడం విడ్డూరంగా ఉంది. తిరుగుపండుగ రోజున అధికారుల జాతకాలన్ని వెలుగు చూస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు మేడారాన్ని సందర్శించాలని సౌకర్యాలను కల్పించాలని, మహాజాతర చివరి రోజున శిశు సంక్షేమ, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క ఆదేశించారు. అదేవిధంగా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఐటీడిఏ పీఓ అంకితేలు కూడా అధికారుల నిర్లక్ష్యాన్ని తెలుసుకుని ఆదేశించారు. అయిన ప్పటికి రాకపోవడం వాళ్ళ నిర్లక్ష్యానికి అద్దం పడుతుందని అంటున్నారు.



**-తిరుగుపండుగకు సైతం ఆర్టీసీ ప్రత్యేక బస్సులు**

మహాజాతర ముగిసినప్పటికి బస్సుల రాక పెరిగినందున ఆర్టీసీ ఉన్నతాధికారులు చర్యలు చేపట్టారు. ప్రత్యేక బస్సు సర్వీసులను నడుపుతున్నారు. మేడారానికి వచ్చే భక్తులను చేరవేయడం దేవతలను



దర్శించుకున్న అనంతరం గమ్యస్థానాలకు చేర్చడం సేవలందించేందుకు ప్రత్యేక బస్సులు నడపడం గమనార్హంగా ఉంది. భక్తులు ఇబ్బంది పడకుండా ప్రత్యేక బస్సులు నడపడం గతంలో జరిగిన జాతరల కంటే ఈ సారి జరిగిన జాతరకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. దీంతో భక్తులకు ఇబ్బందులు లేకుండా సునాయసంగా రాకపోకలు సాగిస్తున్నారు.



**-సౌకర్యాలు లేక భక్తుల అవస్థలు**

మేడారం తిరుగుపండుగకు లక్షలాది మంది వచ్చినప్పటికి ఎలాంటి సౌకర్యాలు లేక నానా అవస్థలు పడుతున్నారు. ప్రైవేటు వ్యక్తులు కూడా సౌకర్యాలు కల్పించకపోవడంతో అల్లాడిపోతున్నారు. గద్దెల ప్రాంతం చిలకలగుట్ట, జంపన్నవాగు, ఆర్టీసీ వై.జంక్షన్ శివరాంసాగర్, చెరువు, నార్లాపురం, చింతల క్రాస్ వంటి ప్రాంతాలలో భక్తులు బాగా విడిది చేశారు. ఈ ఏరియాలలో ప్రభుత్వం తరుపున త్రాగునీటి సౌకర్యం లేకపోలేదు. అంతే కాకుండా ప్రభుత్వం తరుపున ఎలాంటి సౌకర్యాలను కూడా అధికారులు చేపట్టకపోవడం నిర్లక్ష్యంగా ఉందంటున్నారు. ఇప్పటికైనా అధికారులు మేడారాన్ని సందర్శించి సౌకర్యాలను ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.



# మన సైన్స్ అధికారి రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రశంస

ప్రభాతవార్త- సుబేదారి:

వరంగల్ జిల్లా సైన్స్ అధికారి డాక్టర్ కట్ల శ్రీనివాస్కి మేడారం మహాజాతర సందర్భంగా ప్రజలలో పర్యావరణం పట్ల స్పృహ కల్పించడంల విస్తృత సేవలకు గాను బుదవారం జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రశంసను అందజేసింది. జిల్లా సైన్స్ అధికారి, జిల్లా ఎన్జిసి కోఆర్డినేటర్ అయిన డాక్టర్ కట్ల శ్రీనివాస్ మహాజాతర మేడారం సందర్భంగా జిల్లాలో పలు రకాల కార్యక్రమాలను నిర్వహించడం, మాడల్ జిల్లా పరిషత్ సమావేశాలను పాఠశాల స్థాయిలో నిర్వహింప చేసి విద్యార్థులలో, ప్రజలలో మహామేడారం జాతర సందర్భంగా ప్లాస్టిక్కు వ్యతిరేకంగా, నీరు, శక్తి, పొదుపు గురించి ప్రజలలో కల్పించిన అవగాహనకు గాను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రిన్సిపాల్ సెక్రటరి వాణిప్రసాద్ ప్రత్యేకంగా ప్రశంసా పత్రాన్ని శ్రీనివాస్కు అందజేశారు. బుదవారం పింగిళి మహిళా కళాశాలలో జరిగిన రాష్ట్ర స్థాయి సైన్స్ దినోత్సవ వేడుకలలో భాగంగా ఇట్టి ప్రశంసా పత్రాన్ని హన్మకొండ జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్, కాలుష్య నియంత్రణ మండలి సైంటిస్ట్ ప్రసన్నకుమార్, టిఎస్ కాస్ట్మెంబర్ సెక్రటరి నగేష్, పింగిళి కళాశాల ప్రధానోపాధ్యాయులు చంద్రమౌళి డా.కట్ల శ్రీనివాస్ను వేదికపై ప్రత్యేకంగా అభినందిస్తూ ప్రిన్సిపాల్ సెక్రటరీ ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి వాసంతి, జిల్లా సైన్స్ అధికారి అభినందనలు తెలియజేశారు.



# శాస్త్రీయ విజ్ఞానం పెంపొందించుకోవాలి

నెల్లికుదురు,ఫిబ్రవరి 28, ప్రభాతవార్త

రామన్ ఎఫెక్టు పితామహుడు సివి రామన్‌ను ఆదర్శంగా తీసుకుని విద్యార్థులు సైన్సు(శాస్త్రీయ విజ్ఞానం)ను పెంపొందించుకుని భారతదేశానికి ఉపయోగపడే రీతిలో విద్యనభ్యసించి,లక్ష్యం చేరుకోవాలని స్థానిక మోడల్‌స్కూల్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె శ్రీనివాస్ విద్యార్థులకు పిలుపునిచ్చారు.బుధవారం మోడల్‌స్కూల్‌లో సైన్సు దినోత్సవంను నిర్వహించుకోగా,విద్యార్థులు సైన్సు పరిజ్ఞానంనకు సంబందించిన అనేక మోడల్స్( సైన్సుఫెర్)ను ప్రదర్శించారు.ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ....చంద్రశేఖర వెంకటరామన్ (సివి రామన్) భారతదేశానికి చెందిన ప్రఖ్యాత భౌతిక శాస్త్రవేత్త అని,1928 ఫిబ్రవరి 28న ఆయన కనుగొన్న రామన్ ఎఫెక్టును రోజును పురస్కరించుకుని గుర్తుగా ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న జాతీయ సైన్సు దినోత్సవం జరుపుకుంటామని వివరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల అద్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.




నర్సింహులపేటలో...........

నర్సింహులపేట : విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలని పాఠశాల ప్రిన్సిపాల్ అనందబాబు అన్నారు.బుధవారం మండల కేంద్రంలోని మోడల్‌స్కూల్‌లో జాతీయ సైన్సు దినోత్సవంను నిర్వహించారు.అనంతరం విద్యార్థులు ఏర్పాటు చేసిన సైన్సుఫెర్‌ను

# ఆయిల్ ఫామ్ సాగుపై రైతులు దృష్టి కేంద్రీకరించాలి

తొర్రూరు,ఫిబ్రవరి 28,ప్రభాతవార్త

ఆయిల్ ఫామ్ సాగుపై రైతులు దృష్టి కేంద్రీకరించాలని ఆయిల్ ఫెడ్ జిల్లా ఇన్చార్జ్ సీహెచ్ రాములు అన్నారు.ఆయిల్‌ఫెడ్ ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని హరిపిరాల లోని రావుల రాఘవేందర్ రెడ్డి ఆయిల్ ఫామ్ తోటలో పంట సాగు మెలకువ లపై రైతులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ దేశంలో ఆయిల్ ఫామ్‌కు ఎక్కువ డిమాండ్ ఉనందున విదేశాల నుంచి ఈ వంట నూనెను దిగుమతి చేసుకుంటున్నామన్నారు.జిల్లాలో ఆయిల్ ఫామ్ విస్తరణకు ఆయిల్‌ఫెడ్ ఆధ్వర్యంలో చర్యలు తీసుకుంటున్నామన్నారు.ఆయిల్‌పామ్ సాగులో చీడపీడలు,వర్షాలు,కోతులు,అడవి పందులు,గాలివానలతో ఎలాంటి నష్టం ఉండదన్నారు.అలాగే పామ్ తోటలో అంతర పంటలను సాగు చేసుకోవచ్చన్నారు.రైతులు పండించిన వీటి గెలల విక్రయాల కోసం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తామన్నారు.తొర్రూరు శివారు గోపాలగిరి గ్రామంలో పరిశ్రమ పనులు కొనసాగుతున్నాయన్నారు.ఫ్యాక్టరీ వరకు పంట



రావాణా ఖ్చులను పూర్తిగా టీఎస్ ఆయిల్‌ఫెడ్ భరిస్తుందని తెలిపారు.రైతులు సాంప్రదాయ పంటల స్థానంలో అధిక లాభాలను ఇచ్చే ఆయిల్ ఫామ్ పంట సాగుపై దృషట్జ సారించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆయిల్ ఫెడ్ జిల్లా కోఆర్డినేటర్ రంజిత్,రైతులు రావుల నరసింహారెడ్డి,జగదీష్,చందర్ రెడ్డి,కడుదల రాజేష్,నర్సమ్మ,కైలయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు సైన్స్ పట్లపై అవగాహణ ఉండాలి

తొర్రూరు,ఫిబ్రవరి 28,ప్రభాతవార్త

,విద్యార్థులు సైన్స్ పట్ల అవగాహణ పెంపొందించుకోవాలని హరిపిరాల ప్రభుత్వ సుధాకరా చారి అన్నారు.భారత శాస్త్రవేత్త సర్ వెంకట రామన్ ఆవిష్కరణ రోజును పురస్కరించుకొని బుధవారం మండలంలోని హరిపిరాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ కార్యక్రమం చేపట్టారు.దానిలో భాగంగా సైన్స్ ఎగ్జిబిషన్ చేపట్టగా విద్యార్థులు తయారు చేసిన ప్రయోగాలు ఆకట్టుకున్నాయి.విద్యార్థులకు క్విజ్,రంగోళి పోటీలు నిర్వహించి ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులు అందిం చారు.సుధాకరాచారి మాట్లాడుతూ చిన్ననాటి నుంచే శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలని వినూత్న ఆలోచనలతో సాంకేతికతను అందిపుచ్చుకుని విద్యార్థులు అత్యున్నత స్థానానికి ఇదగాలన్నారు.బాల్యం నుండే విద్యార్థుల్లో ప్రశ్నించే తత్వాన్ని పెంపొందించాలన్నారు.దేశం అభివృద్ధి చెందాలంటే సైన్స్‌తోనే సాధ్యమవుతుందాన్నారు.విద్య అంటే కేవలం మార్కుల సాధనే కాదని జ్ఞానం,నూతన పరిశోధనల పట్ల విజ్ఞాన ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో



ఉపాధ్యాయులు మధుక ర్,కుమార్ ,సంపత్,రాజే తదితరులు పాల్గొన్నారు.

# బరిగలపల్లి పాఠశాలలో స్వయంపాలన దినోత్సవం

### ఘనంగా సైన్స్ డే ఉత్సవాలు

### విద్యార్థులు పోటీ తత్వాన్ని అలవరుచుకోవాలి

### పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొత్తపల్లి పోషన్న

ములుగు, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త :

ములుగు మండలంలోని బరిగలపల్లి పాఠశాలలో సైన్స్ దినోత్సవం బుధవారం ఘనంగా జరుపుకున్నారు. అలాగే పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం జరుపుకున్నారు. పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి పాఠశాల నిర్వహణ సక్రమంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు క్విజ్, ఆటలలో పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కొత్తపల్లి పోషన్న, ఉపాధ్యాయులు మంద రాజు, అంగన్‌వాడీ టీచర్ ప్రమీల, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.







## శ్రీరాజరాజేశ్వరస్వామి బ్రహోత్సవాల కరపత్రిక ఆవిష్కరణ

నర్సింహులపేట,ఫిబ్రవరి 28, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని శ్రీరాజరాజేశ్వర నవగ్రహా ప్రసన్నాంజనేయస్వామి 18వ వార్షిక బ్రహోత్సవాలు,శివ కళ్యాణ మహోత్సవ కరపత్రికను స్థానిక ఎస్సై సతీష్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు,ప్రధాన నిర్వహకులు దేవెంద్రశర్మ మాట్లాడుతూ....మార్చి 7 నుండి 9వ తేది వరకు బ్రహోత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి కృపకు పాత్రులు కాగలరని కోరారు.ఈ కార్యక్రమంలో శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయ మాజీ చైర్మెన్ బొల్లం రమేష్ బాబు,భక్తులు వేముల నర్సింహారెడ్డి,గూడురు కనుకం,మూఢావత్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను అశీర్వధించిన మాజీ ఎమ్మెల్యే

నర్సింహులపేట,ఫిబ్రవరి 28, ప్రభాతవార్త



కొమ్ములవంచ గ్రామ మాజీ సర్పంచ్ దాసరోజు వెంకటేశ్వర్లు కుమారుని వివాహానికి మాజీ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్ మండల కేంద్రంలోని శ్రీవెంకటేశ్వర పంక్షన్‌హాల్‌లో బుధవారం జరిగిన వివాహా వేడుకకు హాజరై నూతన వధూవరులను అశీర్వధించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు టేకుల యాదగిరిరెడ్డి,వంశీ,ఎంపిటీసి ఫోరం అధ్యక్షులు రవి కుమార్,కాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులపై పెట్టిన కేసులన వెంటనే ఎత్తివేయాలి

### కిసాన్ కాంగ్రేస్ అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్

ములుగు, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర కిసాన్ కాంగ్రేస్ ఆధ్వర్యంలో ఢిల్లీలో రైతాంగ సమస్యలపై పోరాటం చేస్తున్న రైతులకు మద్దతు తెలుపుతూ సంఘీభావంగా హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన ర్యాలీ ములుగు కిసాన్ కాంగ్రేస్ అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్ పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక విధి విధానాలకు నిజాం కాలేజీ చౌరస్తా నుండి నెక్లోస్ రోడ్‌లో ఉన్న ఇందిరా గాంధీ విగ్రహం వరకు భారీ ర్యాలీ తీశారు. ఈ సందర్భంగా కిసాన్ కాంగ్రేస్ ములుగు జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్ మాట్లాడుతూ వెంటనే రైతులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ కిసాన్ కాంగ్రేస్ రాష్ట్ర అధ్యక్షులు అన్వేష రెడ్డితో కలిసి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఢిల్లీలో రైతులు సమస్యలపై ఉద్యమం చేయగా వారి సమస్యలను పరిష్కరించకపోగా వారిపై కేసులు పెడుతున్నారని అన్నారు. రైతుల సమస్యలు పరిష్కరించాలని, కనీస మద్ధతు ధరకు చట్ట బద్ధత కల్పించాలని, కేంద్ర ప్రభుత్వం రైతులపై పెట్టిన కేసులు వెంటనే ఎత్తివేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ములుగు కిసాన్ కాంగ్రేస్ ప్రచార కార్యదర్శి నూనేటి శ్యాం యాదవ్, మండల అధ్యక్షులు వాకిటి రామకృష్ణారెడ్డి, రాజిరెడ్డి, ప్రభాకర్, రామన్న, సుధాకర్, రమేష్, రాజబాబు, వెంకన్న, మల్లన్న, సాంబయ్య, శ్రీను, రాజు, శంకర్, ములుగు 50 మందికి పైగా పాల్గొనడం జరిగింది.

# సెయింట్ మేరీస్‌లో సిపోరియం వేడుకలు

**-ఆకట్టుకున్న సైన్స్ ఎగ్జిబిట్స్**

హసన్‌పర్తి ప్రభాతవార్త:

వరంగల్ మహానగరంలోని 66వ డివిజన్ హసన్ పర్తిలోని సెయింట్ మేరీస్ హై స్కూల్‌లో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని సిపోరియం వేడుకలను ఘనంగా నిర్వహించారు. భారతదేశం విజ్ఞాన శాస్త్రంలో ప్రపంచ దేశాలతో పోటీ పడగలదని చాటి చెప్పిన సి.వి.రామన్ జయంతిని జాతీయ సైన్స్ దినోత్సవంగా జరుపుకోవడం భారతీయులకు ఎంతో గర్వకారణమని పాఠశాల ప్రిన్సిపాల్ పాకాల తిరుమలేశ్వర్ రెడ్డి తెలిపారు. సి.వి.రామన్ జయంతి సందర్భంగా పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిట్స్ ప్రదర్శనను ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ.. గత పది రోజులుగా పాఠశాల పిల్లలు తమ నైపుణ్యాలను వెలికి తీసి, సృజనాత్మకతతో కూడిన ఎన్నో ఎగ్జిబిట్స్‌ను



తయారు చేసి ప్రదర్శించడం జరిగిందని తెలిపారు. సమాజ అభివృద్ధి, ఆర్థిక అభివృద్ధి సైన్స్‌తో ముడిపడి ఉందని, అందుకే ప్రతి విద్యార్థి విజ్ఞాన శాస్త్రం పట్ల అభిరుచిని పెంచుకోవాలని సూచించారు. పర్యావరణ పర్యావరణ పరిరక్షణ, చంద్రయాన్ నమూనా రాకెట్, అడవుల పెంపకం, విద్యుత్ ఉత్పత్తి, పొదుపుగా నీటి ఇనియోగం నమూనాలు పరిశీలకులను అమితంగా ఆకర్షించాయి. విద్యార్థుల తల్లిదండ్రులు పరిశీలించి తమ పిల్లలు తయారు చేసి, వాటి యొక్క ఉపయోగాలను వివరించడం పట్ల ఎంతో సంతోషాన్ని వ్యక్తం చేశారు. 9వ తరగతి విద్యార్థులు నిర్వహించిన డయాగ్నస్టిక్స్ ద్వారా పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులకు రక్త పరీక్ష, షుగర్ టెస్ట్, బిపి లాంటి పరీక్షలు నిర్వహించి ఫలితాలను చెప్పడంతో ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేసి రానున్న పదవ తరగతి పరీక్షల్లో మంచి మార్కులు సాధించి ఉన్నతమైన జీవితానికి పునాదులు వేసుకోవాలని విద్యార్థులకు ఉపాధ్యాయులు సూచించారు. ఈ వేడుకల్లో పాఠశాల యాజమాన్యం గడ్డం వెంకటేశ్వర్లు, బద్రి నారాయణరెడ్డి, ఎలుక రాజు సదానందం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కాటారం వార్త

### ఇంచార్జ్ కార్యనిర్వాహణాధికారిగా ఎడ్ల మారుతి

కాళేశ్వరం, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త



కాళేశ్వరం దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర దేవస్థానం ఆలయ ఇంచార్జ్ ఈఓగా బుధవారం ఎడ్ల మారుతిని నియమించినట్లుగా దేవాదాయ శాఖ కమీషనర్ కార్యాలయం నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి. ఇదివరకు ఈఓగా విధులు నిర్వహించిన ఎస్ మహేష్ 15రోజులు వ్యక్తిగత సెలవుపై వెళ్లడంతో, అగ్రహారం ఆలయంలో విధులు నిర్వహిస్తున్న ఏ.మారుతిని 15రోజుల పాటు శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి ఆలయంలో ఈఓగా కొనసాగేలా ఉత్తర్వులు వెలువడగా గ్రేడ్1 స్థాయి నుంచి గ్రేడ్2 అధికారిని నియమించడంతో సర్వత్ర ఆసక్తి నెలకొంది.

## నాణ్యమైన నిరంతర విద్యుత్ సరఫరా

**-డీఈలు సామ్యనాయక్**

ఎల్కతుర్తి ప్రభాతవార్త:

వినియోగదారులకు నాణ్యమైన, నిరంతర విద్యుత్‌ను సరఫరా చేయాలని హనుమకొండ రూరల్ డివిజనల్ ఇంజనీరు బి.సామ్యనాయక్ సిబ్బందికి సూచించారు. కమలాపూర్, భీమదేవరపల్లి సబ్ డివిజన్‌లోని సిబ్బందితో ఎల్కతుర్తి మండల కేంద్రంలోని రైతువేదికలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు సిబ్బందికి పలు సూచనలు చేశారు. విద్యుత్ లైన్లు, ట్రాన్స్‌ఫార్మర్లు మరమ్మత్తు చేసేముందు వినియోగదారులకు, అధికారులకు ముందస్తు సమాచారం అందించాలన్నారు. పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని సూచించారు. సిబ్బంది గ్రామాల్లో అందుబాటులో ఉండాలని వెల్లడించారు. గృహజ్యోతి పథకం ప్రతి ఒక్కరికి అందేలా చూడాలని అన్నారు. విద్యుత్ చౌర్యం చేయకుండా, మీటర్ ద్వారా వినియోగించుకునేలా చూడాలన్నారు. వినియోగదారులతో సౌమ్యంగా వ్యవహరిస్తూ వారి సమస్యలను పరిష్కరించాలని సూచించారు. ఈ సమావేశంలో కాన్‌స్ట్రక్షన్ డీఈ హరిప్రసాద్, ఏడీఈ కిరణ్, ఆపరేషన్ ఏడీఈ సైదయ్య, రాజు, ఏఈలు లక్ష్మణ్ నాయక్, రాములు, లక్ష్మణ్, శిరీష్, కుమారస్వామి, కమిరిషియల్ ఏఈ సతీష్, సబ్ ఇంజనీరులు, లైన్ ఇన్‌స్పెక్టర్లు, లైన్మెన్లు, జూనియర్ లైన్‌మెన్, ఆర్టిజన్ సభ్యులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## పొన్నం దిష్టిబొమ్మ దగ్ధం చేసిన బీజేపీ

భీమదేవరపల్లి ప్రభాతవార్త:

పొన్నం ప్రభాకర్ దిష్టిబొమ్మను బీజేపీ కార్యకర్తలు దగ్ధం చేశారు. బుధవారం ముల్కనూర్ అంబేద్కర్ చౌరస్తా వద్ద బీజేపీ కార్యకర్తలు పొన్నం ప్రభాకర్ దిష్టిబొమ్మ దగ్ధం చేసిన అనంతరం మండల పార్టీ అధ్యక్షులు పృథ్వీరాజ్ గౌడ్ మాట్లాడుతూ.. ప్రజాహిత పాదయాత్ర ద్వారా కరీంనగర్ పార్లమెంటరీ నియోజకవర్గ పరిధికి అభివృద్ధికి, సంక్షేమ పథకాల కేంద్ర ప్రభుత్వం ద్వారా లబ్ధి పొందిన వివరాలను ప్రజలకు చెప్పే దిశగా పాదయాత్ర నిర్వహించగా మంత్రి పొన్నం ప్రభాకర్ ఒర్వలేక కాంగ్రెస్ వాదుల చేత దాడులను చేసినందుకు నిరసనగా పొన్నం ప్రభాకర్ దిష్టిబొమ్మ దగ్ధం చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, సదానందం, సంపత్, కిషన్ తదితర బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## కష్టపడి ఇష్టంతో చదివితే ఉత్తమ ఫలితాలు

దుగ్గొండి,ఫిబ్రవరి 28, ప్రభాతవార్త



ప్రతి విద్యార్థి కష్టపడి ఇష్టంతో చదివితే ఉత్తమ ఫలితాలు వస్తాయన్నారు. మండలంలోని గిర్నిబావి మహాత్మజ్యోతిరావుపూలే గురుకుల పాఠశాలలో బుధవారం జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా సీవీరామన్ చిత్రపటానికి పూలమాల వేశారు. అనంతరం పాఠశాలలో విద్యార్థులు ఎగ్జిబిట్లను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఏదో ఒకటి సాధించాలనే తపన ఉండాలన్నారు. మనం తలుచుకుంటే ఏ పనినైనా అవలీలగా సాధించవచ్చన్నారు. అనంతరం ఎగ్జిబిట్లను పరిశీలించారు. క్విజ్ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్, సుకుమార్, రాజు, సోమారాణి, సమత, శారద, కోటి, కిరణ్, రాకేష్, బషీరోద్దీన్, వీరేందర్, కృష్ణమూర్తి, లక్ష్మణ్, సతీష్, సునిత, అనిల్, ప్రేమలత తదితరులు పాల్గొన్నారు. కాగా మండల కేంద్రం ఆదర్శవాణి హైస్కూల్‌లో జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా ఎగ్జిబిట్లను నిర్వహించారు. ముందుగా సీవీరామన్ చిత్రపటానికి పూలమాల వేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ నగనబోయిన రవి, డైరెక్టర్ బుచ్చన్న, ప్రిన్సిపాల్ సుధాకర్, ఉపాధ్యాయులు సాంబయ్య, స్వప్నచారి, రమ్య, ప్రియలత, వీణ, వెన్నెల తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మిపురం గ్రామపంచాయతీ రికార్డులు ఆకస్మికంగా తనిఖీ

దుగ్గొండి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త



మండలంలోని లక్ష్మిపురం గ్రామపంచాయతీ రికార్డులను ఎంపిడివో అరుందతి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీలో రికార్డులను పూర్తి స్థాయిలో రాయాలన్నారు. సిబ్బంది జీతాల గుర్చి వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో ఇంటి నల్లా పన్నులు వంద శాతం పూర్తి చేయాలన్నారు. రాబోయే వేసవి కాలంలో నీటి ఎద్దడి లేకుండా చూసుకోవాలన్నారు. ఎక్కడైనా పైపులు లీకేజి అయితే వెంటనే సరిచేయాలన్నారు. పైపులకు నీళ్ల వస్తున్నాయా, ఎన్ని గేట్‌వాల్స్ ఉన్నాయని తెలుసుకున్నారు. కాగా పల్లె ప్రకృతి వనం వన నర్సరీలను డంపింగ్ యార్డులను పరిశీలించారు. గ్రామంలో సిబ్బంది పారిశుద్ధ్య పనులపై దృష్టి పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కొండల్‌రెడ్డి పాల్గొన్నారు.

## నేడు వేలం పాట..

కాళేశ్వరం(మహదేవపూర్), ఫిబ్రవరి 28, ప్రభాతవార్త

మహదేవపూర్ మండలకేంద్రంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎక్సైజ్ శాఖ ఆదేశాల మేరకు ఇటీవల గుడుంబా తరలిస్తూ పల్సర్ బైక్ వాహనానికి గురువారం ఉదయం 10గంటలకు మహదేవపూర్ పోలీస్ స్టేషన్‌లో వేలం పాట నిర్వహించినట్లు ఎస్ఐ కొట్టే ప్రసాద్ ప్రకటనలో పేర్కొన్నారు. ఆసక్తి గలవారు వేలం పాటలో పాల్గొనాలని వారు తెలిపారు.

## 5సంవత్సరాలలోపు పిల్లలకు పోలీయో చుక్కలు వేయించాలి

**-ఎంపిపి రాణిబాయి-రామారావు**

కాళేశ్వరం(మహదేవపూర్), ఫిబ్రవరి 28, ప్రభాతవార్త



మార్చి 3వ తేదిన నిర్వహించనున్న పల్స్ పోలీయో కార్యక్రమాన్ని అన్ని శాఖల సమన్వయంతో విజయవంతంగా నిర్వహించాలని ఎంపిపి రాణిబాయి-రామారావు ప్రకటనలో పేర్కొన్నారు. సమావేశంలో ఎంపిడిఓ వెంకటేశ్వర్లు, డాక్టర్ సుస్మిత, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## కలెక్టర్ ఆధ్వర్యంలో నేడు సమీక్ష సమావేశం

కాళేశ్వరం, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త

మహదేవపూర్ మండలం కాళేశ్వరంలోని పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర దేవస్థానం కార్యనిర్వాహణాధికారి కార్యాలయం వద్ద 7 8 9తేదీలలో జరిగే మహాశివరాత్రి ఏర్పాట్ల గురించి జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించే సమన్వయ సమావేశానికి గ్రామ పరిధిలోని ప్రజాప్రతినిధులు హాజరుకావాలని ఆలయ కార్యనిర్వాహక అధికారి ఎడ్ల మారుతి ప్రకటనలో పేర్కొన్నారు.

## బీజేపీ నాయకులపై కాంగ్రెస్ నాయకులు ఫిర్యాదు

భీమదేవరపల్లి ప్రభాతవార్త:

భీమదేవరపల్లి మండల బీజేపీ నాయకులపై కాంగ్రెస్ నాయకులు ముల్కనూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. బుధవారం మండల బీజేపీ నాయకులు ముల్కనూర్ అంబేద్కర్ చౌరస్తా వద్ద పొన్నం ప్రభాకర్ దిష్టిబొమ్మ తగలబెడుతూ అమర్యాదగా అనుచిత వ్యాఖ్యలు చేస్తూ అవమానించినందుకు గాను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్టంపల్లి ఐలయ్య ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ నాయకులు ముల్కనూర్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ సాయి బాబుకు రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు.


# పివీని అవమానించింది కాంగ్రెస్సే

## -కేసీఆర్‌కు ఎన్నికలు వస్తేనే పీవీ గుర్తొస్తాడు
## -పీవీని గౌరవించింది మోడీ ప్రభుత్వం: ఎంపీ బండి సంజయ్



భీమదేవరపల్లి ప్రభాతవార్త: పీవీని అడుగడుగునా అవమానించింది కాంగ్రెస్ పార్టీ అని ఎంపీ బండి సంజయ్ అన్నారు. బుధవారం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి ఆధ్వర్యంలో ప్రజాహిత పాదయాత్ర పర్యటనలో భాగంగా బండి సంజయ్ మంగళవారం రాత్రి మండల పరిధిలోని మల్లారం కొత్తకొండలో పాదయాత్ర చేసి కొత్తకొండ హరిత హోటల్‌లో బస చేసి బుధవారం తెల్లవారు జామున కొత్తకొండ వీరభద్ర స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించి గట్ల నర్సింగాపూర్ నుండి పీవీ స్వగ్రామమైన వంగరలో పీవీ నివాసంలోనే పీవీ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించిన అనంతరం వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఇన్ని రోజులు నిలబడిందంటే పీవీ చేసిన సేవలే అని, కానీ కాంగ్రెస్ పార్టీ పీవీ నరసింహారావును అడుగడుగున అవమానించి కుటుంబ సభ్యులను బాధపెట్టి ఏ విధమైన గుర్తింపు లేకుండా కాంగ్రెస్ పార్టీ చేసిందని ధ్వజమెత్తారు. కానీ మోడి ప్రభుత్వం భారతరత్న ఇచ్చి గౌరవించిందని మహనీయులు చేసిన సేవలు భావితరాలకు అందించడం కోసం స్మారకాల ఏర్పాటు చేస్తుందని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ఎన్నికలు వస్తేనే పీవీ గుర్తుకు వస్తాడని, జయంతి, వర్ధంతి గుర్తుకు వస్తాయని ప్రపంచం అబ్బురపరిచేలా పివి శతజయంతి తోత్సవాలు నిర్వహిస్తామని ప్రగల్భాలు పలికి పివి స్మృతి వనం లైబ్రరీ లాంటి ఏర్పాట్లు చేస్తామని చెప్పి మధ్యలోనే వదిలేశారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు దొందు దొందేనని అన్నారు. దేశంలోని మహనీయులను గుర్తించి వారిని గౌరవించేది మోడీ ప్రభుత్వం మాత్రమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా బీజేపీ అధ్యక్షురాలు రావు పద్మ, హనుమకొండ జిల్లా బీజేపీ కార్యదర్శి మాచర్ల కుమారస్వామి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పృధ్వీరాజ్, మండల మహిళా పార్టీ అధ్యక్షురాలు అంబీర్ కవిత, నోముల బిక్షపతి, ఊషకోయిల కిషన్, సంపత్, సాయితేజ, దొంగల వేణు తదితర బీజేపీ పార్టీ కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# రైతుల ఉద్యమానికి సంఘీభావ ర్యాలీ




హసన్‌పర్తి ప్రభాతవార్త: దేశ రాజధాని ఢిల్లీలో రైతులు చేస్తున్న ఉద్యమానికి మద్దతుగా హనుమకొండ జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం సంఘీభావ ర్యాలీని ప్రారంభించారు. జిల్లాలోని వివిధ మండలాల నుంచి చేరుకున్న రైతులను పెద్ద పెండ్యాల సమీపంలో జండా ఊపి సంఘీభవరాలిని ప్రారంభించారు. రైతులంతా హైదరాబాదుకు చేరుకొని ఢిల్లీలో చేపట్టిన రైతుల ధర్నాకు పెద్ద ఎత్తున తెలుపుటకు బయలుదేరారు. ఈ సందర్భంగా వెంకట్రాం నరసింహారెడ్డి మాట్లాడుతూ.. ఎలాంటి రాజకీయ ప్రయోజనాలు లేనటువంటి రైతులు తాము పండించిన పంటలకు కనీస మద్దతు ధర ప్రకటించాలని కోరుతూ చేపట్టిన ధర్నాను కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశాడు. దేశవ్యాప్తంగా ఉన్న రైతులు కదలకముందే రైతుల డిమాండ్లను కేంద్ర ప్రభుత్వం పరిగణలోకి తీసుకొని పరిష్కార మార్గాలను చూపాలని, లేకుంటే రైతులంతా రోడ్ ఎక్కాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ ర్యాలీలో హసన్ పర్తి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు తంగళ్ళపల్లి తిరుపతి, జొన్న రవీందర్, రామరాజు, పుల్ల రవీందర్, వేల్పుల సంపత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# పర్వతగిరిలో ఘనంగా నేషనల్ సైన్స్ డే



పర్వతగిరి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని విశ్వ జెనిత్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో నేషనల్ సైన్స్ డేను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి పర్వతగిరి ఎంపిటిసి మాదుగుల రాజు ముఖ్య అతిథిగా విచ్చేసి విద్యార్థులు తయారుచేసిన ఎగ్జిబిట్లను ఆసక్తిగా పరిశీలించి, ఉత్తమ ప్రదర్శన చేసిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. సైన్స్‌డేలో విద్యార్థులకు 40కి పైగా ఎగ్జిబిట్లు తయారు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ ఎర్రబెల్లి హరికుమార్ మాట్లాడుతూ సి.వి.రామన్ చేసిన రామన్ ఎఫెక్ట్ ఫలితంగా ఈ రోజున మనం సైన్స్‌డేను జరుపుకుంటున్నామని, మనిషి జీవన విధానం సైన్స్‌తో ముడిపడి ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

**కేజీబీవీ పాఠశాలలో....**

సి.వి.రామన్ సైన్స్‌కి అందించిన విశేషమైన సేవలకి గుర్తుగా నేషనల్ సైన్స్ డే సెలబ్రేషన్స్‌లో భాగంగా బుధవారం పర్వతగిరి మండలంలోని కేజీబీవీ పాఠశాలలో విద్యార్థులకు క్విజ్, పెయింటింగ్, పాటలు పలు సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు సైన్స్‌కి సంబంధించిన ఎగ్జిబిట్స్ తయారు చేసి ప్రదర్శించి చాలా ఉత్సాహంగా విద్యార్థులు పాల్గొన్నారు. పాఠశాల స్పెషల్ ఆఫీసర్ నాజియా సల్మా, ఉపాధ్యాయినిలు విద్యార్థులను అభినందిస్తూ వారికి సైన్స్‌కి సంబంధించి విలువైన సందేశం ఇచ్చారు.

**జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో....**

రామన్ ఎఫెక్ట్ పురస్కరించుకొని నేడు జడ్పిహెచ్ఎస్ పర్వతగిరి పాఠశాలలోని నేషనల్ సైన్స్ డేని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు- ఉపాధ్యాయులు సీవీ రామన్ చిత్రపటానికి నివాళ్లర్పించారు. విద్యార్థులు వివిధ రకాల సైన్స్ ప్రయోగాలతో అలరించారు. హెచ్ఎం రమేష్ మాట్లాడుతూ విద్యార్థులు సీవీరామన్‌ను ఆదర్శంగా తీసుకొని శాస్త్రవేత్తలుగా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో సైన్స్ టీచర్ పాక రమేష్‌బాబు, డీ.ప్రతిభ, ఏ.మనోహర్, కే.రాజ్‌కుమార్, జీరాజు, కే.శ్రీధర్, బీ.హరిలాల్‌లు పాల్గొన్నారు.

**విస్డమ్ పాఠశాలలో....**
**రేపటి భవిష్యత్‌కు విద్యార్థులే విజ్ఞాన గనులు....**

జాతీయ సైన్స్ దినోవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని విస్డం పాఠశాలలో నిర్వహించిన సైన్స్ ఫెస్ట్‌లో విద్యార్థినీ విద్యార్థులు వివిధ రకాల విజ్ఞాన విషయాలపైన దాదాపు 60 రకాలైన ప్రాజెక్టులు, మోడల్స్ తయారు చేసి వాళ్ల యొక్క ప్రతిభను చాటారు. తదనంతరం విద్యార్థులకు సైన్స్‌కు సంబంధించిన క్విజ్, సాంస్కృత కార్యక్రమాలను నిర్వహిం, ఇ ప్రదర్శనలో ప్రతిభ కనబరిచారు. విజేతలకు ప్రిన్సిపాల్ దేవేందర్, డైరెక్టర్లు సుధాకర్, శ్రీనివాస్ బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి విద్యార్థులు రాభోయే తరానికి మార్గదర్శకులని వారు విజ్ఞానవంతులైతే దేశం అన్ని రంగాలలో అభివృద్ధి చెంది ముందుకు సాగుతుందని కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించారు.




# మానవ జీవన గమనం సైన్స్

ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :




మానవ జీవన గమనం సైన్స్‌తోనే అని కేయూ వీసీ ఆచార్య తాటికొండ రమేష్ అన్నారు. జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా బుధవారం విశ్వవిద్యాలయ సెనెట్‌హాల్‌లో రాజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఉపన్యాస కార్యక్రమంలో రీసెర్చ్ ఇంక్వైరి అండ్ సైంటిఫిక్ టెంపర్ ముఖ్య అతిథిగా విచ్చేసి పరిశోధకులు విద్యార్థులు బోధనా సిబ్బందిని ఉద్దేశించి ప్రసంగించారు. సైన్స్‌కు మానవ నాగరికతకు సంబంధం ఉందని, సైన్స్ ఫలితాలు ఎన్నో విఫలాల తరువాత బయటకు వస్తాయని, ప్రతి పనిలో ఆటుపోట్లు ఉంటాయని, నిరంత ఘర్షణ, విశ్వాసంతోనే సైన్స్ అని సైన్స్‌కు సమాజానికి సంబంధించిందని, అస్పష్టత నుంచి స్పష్టతకు మార్గం సైన్స్ అన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి మాట్లాడుతూ సైన్స్‌డే కేవలం సైన్స్ విద్యార్థులకు మాత్రమే పరిమితం కాదని, సైన్స్ అందరిదన్నారు. కార్యక్రమంలో పలువురు బోధనా సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు సందేహాలను నివృత్తి చేశారు.

# మోడల్ స్కూల్లో ఇంటర్మీడియట్ ఎగ్జామ్స్ సెంటర్ల ఏర్పాటు



పర్వతగిరి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త

పర్వతగిరి మండలంలో సోషల్ వేల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్, మోడల్ స్కూల్లో ఇంటర్మీడియట్ ఎగ్జామ్స్ సెంటర్లను ఏర్పాటు చేశారు. బుధవారం జరిగిన ఫస్ట్ ఇయర్ తెలుగు ఎగ్జామ్. సోషల్ వేల్ఫేర్ స్కూల్లో 169 మంది స్టూడెంట్లకు గాను 5 ఆబ్సెంట్ అయినట్లు ఎగ్జామినేషన్ చీఫ్ సూపర్డెంట్ సమ్మయ్య, డిపార్ట్మెంటల్ ఆఫీసర్ ప్రసాద్ తెలిపారు. మోడల్ స్కూల్లో 191 మంది స్టూడెంట్లకు గాను అందరూ ప్రజెంట్ అయినట్లు ఎగ్జామినేషన్ చీఫ్ సూపర్డెంట్ గణేష్, డిపార్ట్మెంటల్ ఆఫీసర్ ప్రభాకర్ తెలిపారు. కాగా ఎగ్జామినేషన్ సెంటర్ల వద్ద ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా ఎస్సై వెంకన్న ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు నిర్వహించారు.

# ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు ప్రారంభం

పరకాల, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త

ఇంటర్మీడియట్ పరీక్షలు బుధవారం పరకాలలో ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. పట్టణంలోని ప్రభుత్వం జూనియర్ కళాశాలతో పాటు ఎస్వీ జూనియర్ కళాశాలలో పరీక్షలు నిర్వహించారు. విద్యార్థులు 8 గంటలకే పరీక్షా కేంద్రాలకు చేరుకొని హాల్‌టికెట్ నెంబర్లు చూసుకొని గదుల్లోకి వెళ్లారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా కళాశాల యాజమాన్యాలు సదుపాయాలు కల్పించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 269 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కావాల్సి ఉన్నప్పటికి 35 మంది విద్యార్థులు హాజరు కాలేదు. ఎస్వీ జూనియర్ కళాశాలలో 288 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉన్నప్పటికి 31మంది విద్యార్థులు హాజరు కాలేదని విద్యాశాధికారులు తెలిపారు.

# రోడ్డును కబ్జా చేసి షెడ్ నిర్మాణం

**తొలగించిన జిపి సిబ్బంది**

**వాగ్వివాదానికి దిగిన సదరు వ్యక్తి**

**పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన జిపి అధికారులు**

ఏటూర్‌నాగారం, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని ఆకువారి ఘన్‌పూర్ మెయిన్ రోడ్డు పక్కన వల్స శ్రీను మరియు పింగిళి లక్ష్మీ కుమారిల ఇళ్ల మధ్యగల 20 అడుగుల రోడ్డును మండల కేంద్రానికి చెందిన వావిలాల స్వామి మంగళవారం రాత్రి సిమెంట్ ఫిల్లర్లతో రేకుల షెడ్ నిర్మించి రోడ్డుకు ఆక్రమించడం జరిగింది. ఇట్టి సమాచారం తెలిసిన గ్రామ పంచాయతీ అధికారులు బుధవారం ఉదయం సందర్శించి వారి సిబ్బందితో షెడ్‌ను తొలగిస్తుండగా, అక్కడకు చేరుకున్న స్వామి వారితో వాగ్వివాదానికి దిగా మీకు ఈ స్థలానికి సంబంధం లేదు. రెవెన్యూశాఖకు సంబంధించిందని వాదన చేస్తూ వారిపై ఎస్సీ అట్రాసిటీ కేసు పెడతానని గొడవ చేయగా, వెనుదిరిగిన గ్రామ పంచాయతీ అధికారులు స్థానిక పోలీస్ స్టేషన్‌లో స్వామిపై చట్ట రీత్య చర్యలు చేపట్టాలని ఫిర్యాదు చేశారు. అనంతరం తహసీల్దార్‌కు, ఎంపిడివోకు ఇట్టి విషయమై ఫిర్యాదు చేయడం జరిగింది. గతంలోనే ఈ రోడ్డును సీసీరోడ్డుగా నిర్మాణం చేపట్టేందుకు గ్రామ పంచాయతీ నుండి నిధులు మంజూరైయ్యాయని, త్వరలో రోడ్డు పనులు ప్రారంభించనుండగా, ఈ రోడ్డు అక్రమణకు గురికావడంతో పలువురు సందిగ్ధంలో ఉన్నారు. ఏది ఏమైనా ప్రజలకు ఉపయోగపడే రోడ్డుపై నిర్మాణం చేపట్టిన షెడ్‌ను తొలగించి వెంటనే రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని ఆ ప్రాంత ప్రజలు సంబంధిత అధికారులను కోరుతున్నారు.

## చల్లంగా చూస్తే .. మీ దీవెనలు మాకే..

**-మేడారంలోని సమ్మక్క గుడిలో పూజారులు మొక్కులు**

**-కన్నెపెల్లి సారలమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు**

**-పూజార్ల సంఘం అధ్యక్షుడు జగ్గారావు ఆధ్వర్యంలో పూజలు నిర్వహణ**

మేడారం, ప్రభాతవార్త :

సల్లంగా చూడు తల్లి ... చల్లంగా చూస్తే మీ దీవెనలు మాకే .. మళ్ళీ వచ్చే జాతరకు అందరం ఆరోగ్యంగా ఉండాలి అని పూజార్లంతా సమ్మక్క సారలమ్మల దేవతలకు మొక్కులు సమర్పించారు. మహాజాతర అనంతరం బుధవారం రోజున మేడారం కన్నెపెల్లిలో తిరుగుపండుగను ఎంతో వైభవంగా నిర్వహించారు. మేడారంలోని సమ్మక్క గుడి, కన్నెపెల్లిలో సారలమ్మ ఆలయాన్ని శుభ్రం చేశారు. మహిళలు సందర్శించి పసుపు, కుంకుమలతో అలంకరించారు. మేడారంలోని ప్రధాన పూజారి మునేందర్ ఇంటి నుండి మహిళలు మంగళహారతులు పట్టుకుని దేవుని ఆలయాలకు పయనమై డోలువాయిద్యాలతో చేరుకున్నారు. గుడులలో గుడి ముందట ముగ్గులతో అలంకరించారు. గుడులలో పూజారులు ప్రత్యేక మొక్కులు, సమ్మక్క పూజారులు గుడికి చేరుకుని పూజలు చేశారు. కొబ్బరికాయలు కొట్టి కొబ్బరి బెల్లం పెట్టి నైవేద్యాన్ని సమర్పించారు. మహాజాతరలో ఏమైనా తప్పు ఒప్పులు జరిగినట్లు అయితే క్షమించమని వేడుకున్నారు. మళ్ళీ వచ్చే మహాజాతర వరకు అందరిని చల్లంగా చూడాలని వేడుకున్నారు. అదేవిధంగా కన్నెపెల్లిలో సారలమ్మ గుడిలో ప్రధాన పూజారి కాక సారయ్య ఆధ్వర్యంలో పూజారులు కిరణ్, శ్యాం, కాక అమృత, కాక వెంకన్న, పూజారులు, మహిళలు, గ్రామస్తులు, అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో సమ్మక్క పూజారులు మునేందర్, కొక్కెర కృష్ణ, రమేష్, పాపారావు, వెంకటేశ్వర్లు, ఆలయ అర్చకులు సిద్దబోయిన అరుణ్‌కుమార్, సిద్దబోయిన అనిల్‌కుమార్, బోజారావు, జనార్ధన్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

-మేడారం, కన్నెపల్లి గ్రామాలలో వైభవంగా పండుగ

మేడారం, కన్నెపల్లి గ్రామాలలో అత్యంత వైభవంగా తిరిగుపండుగను నిర్వహించారు. మునుపెన్నడూ లేని విధంగా పండుగ నిర్వహించడం కొత్తదనాన్ని సంతరించుకుంది. గతంలో ప్రధాన పూజారులు మాత్రమే ఆలయంలో మొక్కులు సమర్పించేది. యాటను బలించి ఇంటింట మాంసాన్ని వండుకుని తినేది. అలాంటిది ఈ సారి మహాజాతర అనంతరం తిరుగు పండుగ రోజున సమ్మక్క పూజారులు 10 మంది సారలమ్మ పూజారులు ఐదుగురు ప్రతి ఇంటి నుండి మేకను మొక్కులుగా సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. పూజార్ల ఇండ్లలోని ఆడబిడ్డలు సమ్మక్క సారలమ్మకు నూతన వస్త్రాలు సమర్పించి మొక్కుకున్నారు.

## పెండింగ్ వేతనాలు చెల్లించాలని డిడికి వినతి



ఏటూర్‌నాగారం, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:

గిరిజన ఆశ్రమ పాఠశాలలు, మరియు హాస్టల్స్‌లో డైలీవేజ్ మరియు ఔట్ సోర్సింగ్ వర్కర్లకు 18 నెలలుగా ఉన్నటువంటి పెండింగ్ వేతనాలు చెల్లించాలని బుధవారం డైలీవేజ్ మరియు ఔట్ సోర్సింగ్ యూనియన్ సిఐటియు జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్ ఆధ్వర్యంలో ఐటిడిఏ డిడి పోచంకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు రాజేందర్ మాట్లాడుతూ డైలీ వైజ్ వర్కర్లకు కనీస వేతనం రూ. 26 వేలు అందజేయాలని, ఔట్ సోర్సింగ్ వర్కర్లకు జీవో నెంబర్ 60 ప్రకారం రూ. 15600 వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడే నాటికి ఐదు సంవత్సరాల సర్వీస్ కలిగిన కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి కార్మికుడికి ప్రమాద భీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. కరోనా లాక్ డౌన్ కాలానికి వేతనం ఇవ్వాలని, ప్రతి వర్కర్‌కు రెండు జతలు యూనిఫామ్ దుస్తులు అందజేయాలని, పోస్టు మెట్రిక్ వర్కర్ల నుండి ఔట్ సోర్సింగ్ ఏజెన్సీ కట్ చేసిన పిఎఫ్ డబ్బులు మొత్తం కార్మికుల అకౌంట్‌లో జమ చేసే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బడే సులోచన, కమల, శాంతమ్మ, సంతోష, రమణమ్మ , సమ్మయ్య పాల్గొన్నారు.

## సంతాపం తెలిపిన కలాం ఫౌండేషన్

**వ్యవస్థాపక అధ్యక్షులు ఎమ్డీ. సర్వర్ అహ్మద్**

**రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పెండ్యాల సతేంద్రం**

వెంకటాపూర్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త :

ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవిపేట గ్రామానికి చెందిన ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుడు తౌటిరెడ్డి జగన్నాథ రెడ్డి (103) అనారోగ్యంతో హైదరాబాద్‌లో మంగళవారం మృతి చెందాడు. గత కొద్ది రోజులుగా అనారోగ్యానికి గురైన ఆయన ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. రజాకార్ల మూవ్‌మెంట్‌లో నిజాం పరిపాలన కు వ్యతిరేకంగా జగన్నాథరెడ్డి భార్య భర్తలు కాసాని నారాయణ ఆధ్వర్యంలో పోరాటం చేశారు. లక్ష్మీదేవిపేట గ్రామంలో ఎవరికి ఏ ఆపద వచ్చిన స్పందించి వారికి సహాయం చేసే జగన్నాథరెడ్డి దంపతులు అంటే గ్రామస్తులకు ఎంతో గౌరవం. గత సంవత్సరం ఆయన కుమారుడు తౌట్ రెడ్డి మధుసూదన్ రెడ్డి మృతి చెందాడు. కాగా జగన్నాథరెడ్డి హైదరాబాద్‌లోని తన చిన్న కుమారుడు ఇంటి వద్ద ఉండగా అనారోగ్యంతో చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఆయన అంత్యక్రియలు హైదారాబాదులో బుధవారం నిర్వహిస్తామని కుటుంబ సభ్యులు తెలిపారు.

కలాం ఫౌండేషన్ సంతాపం...

లక్ష్మీదేవిపేట గ్రామానికి చెందిన తౌట్ రెడ్డి జగన్నాథరెడ్డి మృతి తీరని లోటని కలాం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎమ్డీ. సర్వర్ అహ్మద్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పెండ్యాల సతేంద్రం తెలిపారు. ఆయన మృతి పట్ల వారు స్పందించి మాట్లాడుతూ ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తున్నామని పేర్కొన్నారు.

ములుగు వార్త



## టైటిల్. కాంగ్రెసోళ్లు చరిత్ర తెలుసుకోని మాట్లాడాలె

ఆత్మకూరు.ఫిబ్రవరి,ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీ నాయకులు రాముడి గురించి మాట్లాడె ముందు శ్రీరాముడి చరిత్ర తెలుసుకోవాలని బిజెపీ మండల పార్టీ అధ్యక్షుడు ఇర్సడ్ల సదానంధం అన్నారు. బుధవారం ఆత్మకూరు మండల కేంద్రంలో సమావేశం ఏర్పాటు చేసి సదానంధం మాట్లాడుతూ,మంత్రి పొన్నం ప్రభాకర్ రాముడి పుట్టుక పై వ్యాఖ్యలు చేయడం బాధాకరమన్నారు.హుస్నాబాద్ నియోజకవర్గంలో వంగర గ్రామంలో బిజెపి పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి,ఎంపీ బండి సంజయ్ ప్రజాహిత యాత్రపై కాంగ్రెస్ గూండాలు బిజెపీ కార్యకర్తలపై దాడి చేయడం తము తీవ్రంగా ఖండిస్తున్నామని,బండి సంజయ్ యాత్రతో కాంగ్రెస్ పార్టీకి వణుకు పుడుతుందని,ప్రజాహిత యాత్రకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని ఓర్వలేని కాంగ్రెస్ పార్టీ నాయకులు దాడులు చేస్తున్నారని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో బిజెపీ నాయకులు,శ్రీకాంత్‌రెడ్డి,వంగల బుచ్చిరెడ్డి. బయ్య పైడి,మహిళ నాయకురాలు శ్రీలత పాల్గొన్నారు.

## ప్రశాంతంగా మొదటి ఇంటర్ పరీక్షలు

ఏటూర్‌నాగారం, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:



మండల కేంద్రంలో ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు మొదటిరోజు ప్రశాంతంగా జరిగాయి. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మరియు టిటిడబ్ల్యూఆర్‌జెసి బాలికల కళాశాలల యందు సెంటర్లు ఏర్పాటు చేయగా, ప్రభుత్వ జూనియర్ కళాశాల 354 మంది విద్యార్థులకు గాను 323 మంది విద్యార్థులు హాజరై పరీక్షలు రాయగా, 31 మంది గైర్హాజర్ అయ్యారు. టిటిడబ్ల్యూఆర్‌జేసీ బాలికల కళాశాల నందు 166 మంది విద్యార్థులకు గాను 155 మంది హాజరై పరీక్షలు రాయడం జరిగింది. 11 మంది గైర్హాజర్ అయ్యారు.

## ఐటిడిఎ డిఇగా రాములు

ఏటూర్‌నాగారం, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:



ఏటూర్‌నాగారం ఐటిడిఏ ట్రైబల్ వెల్ఫేర్ డిఇగా రాములు బుధవారం నియమితు లైనారు. ఈయన భద్రాచలం ఐటిడిఏ డీఇగా విధులు నిర్వహిస్తూ బదిలీపై ఏటూర్‌నాగారం డిఇగా బాధ్యతలు స్వీకరించారు .

## నర్సరీలను పరిశీలించిన డిఆర్‌డిఓ శ్రీనివాస్

వెంకటాపూర్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త :

వెంకటాపూర్ మండలంలోని వెంకటాపూర్, ఎల్లారెడ్డి పల్లె, నల్లగుంట, లక్ష్మీదేవిపేట గ్రామాలలో బుధవారం డీఆర్డీవో శ్రీనివాస్ బుధవారం నర్సరీలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్డీవో శ్రీనివాస్ మాట్లాడుతూ ఎండలు తీవ్రంగా ఉండటం వలన నర్సరీ షెడ్స్, నెట్ ల ఏర్పాటు చేయాలని తెలిపారు. నర్సరీలకు క్రమం తప్పకుండా నీటిని అందించాలని ఆయన పేర్కొన్నారు. ఆయన వెంట ఎపీడీ వెంకటనారాయణ, ప్లాంటేషన్ మేనేజర్ కిశోర్, ఏపీఓ సునీత, ఈసీ సురేష్, టెక్నికల్ అసిస్టెంట్ లు కుమార స్వామి, సురేష్, ఫీల్డ్ అసిస్టెంట్ రామాచారి, రాధిక, సారంగపాణి తదితరులు పాల్గొన్నారు.

# శాస్త్రసాంకేతిక రంగం అభివృద్ధియే దేశాభివృద్ధి

## -మండలంలో ఘనంగా జాతీయసైన్స్ దినోత్సవం

గార్ల, ఫిబ్రవరి28 (ప్రభాతవార్త):

దేశాభివృద్ధి శాస్త్రసాంకేతిక రంగాలపై ఆధారపడి ఉంటుందని, శాస్త్రసాంకేతిక రంగం అభివృద్ధి పరిచిననాడే దేశాభివృద్ధి చెందుతుందని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలల భౌతికశాస్త్రం ఉపాధ్యాయులు మాచర్ల సుందర్‌కుమార్, గోపాలపురం ప్రధానోపాధ్యాయులు మోకాళ్ళ రామచంద్రు,లు అన్నారు. జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా మండలంలోని ప్రభుత్వ పాఠశాలలు, వివిధ ప్రవేటు పాఠశాలలో సైన్స్



దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతు శాస్త్రసాంకేతిక పరిశోధన రంగానికి ప్రభుత్వం నిధులు పెంచి అభివృద్ధికి కృషి చేయాలన్నారు. సైన్స్‌పట్ల, శాస్త్రీయరంగంపై విద్యార్థులు చిన్నతనం నుండియే మక్కువచూపి శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని సూచించారు. పాఠ్యపుస్తకాలలో శాస్త్రీయం కాని అంశాలను తొలగించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం విద్యార్థులకు వ్యాసరచన, డిబెట్, డ్రాయింగ్ పోటీలను నిర్వహించి బహుమతులను అందజేశారు. పెద్దకిష్టాపురం, గోపాలపురం పాఠశాలలోని జీవశాస్త్ర ఉపాధ్యాయులు పి.శ్రీనివా సరావు, ఎస్. వీరభద్రం,లను పూల మాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో ప్రదానో పాధ్యాయులు నాగేశ్వరావు, సారంగపాణి, మహేష్, అబ్బుల్లా, థావూర్య, శంకర్, డి.పద్మ, రామచంద్రు, బి.శివ, మధు, వీరన్న, వీరస్వామి, బుచ్చా, విద్యార్థులు తదితరులున్నారు.

## విజయవంతంగా విజయసంకల్పయాత్ర

గార్ల, ఫిబ్రవరి28 (ప్రభాతవార్త):



భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలో నిర్వహి స్తున్న విజయసంకల్ప యాత్ర గార్ల మండలంలో విజయవ ంతగా ముగిసింది. బుధవారం మండల కేంద్రం మీదుగా సాగిన విజయసంకల్ప యాత్రలో భాగంగా మండల పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ప్రధాన పురవీధులగుండా సాగిన యాత్ర నెహ్రుసెంటర్‌కు చేరుంది. ఈసందర్భంగా క్రమశిక్షణ కమిటి చైర్మన్ కాకతీయ భద్రాద్రి క్లస్టర్ ఇన్‌చార్జి మారుతినేని ధర్మారావు, రాష్ట్రప్రధాన కార్యదర్శి గుజ్జుల బ్రహ్మేంద్రరెడ్డి, పార్లమెంట్ కన్వీనర్ ముసుగు శ్రీనివాస్, యాత్ర ప్రముఖులు శ్రీనివాసరెడ్డి, జిల్లా అధ్యక్షులు యలమంచలి వెంకటేశ్వరరావు, కార్యవర్గ సభ్యులు యాపసీతయ్య, నియోజకవర్గ కన్వీనర్ బాలగాని గోపికృష్ణ ముఖ్యులుగా పాల్గొని మండల అధ్యక్షులు జశ్వంత్ ఠాకూర్, రాష్ట్రమైనార్టి మోర్చా అధ్యక్షులు రావూక విమల్‌కుమార్, నాయకులతో కలిసి పార్టి జెండాగద్దెను ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షులు జశ్వంత్ ఠాకూర్, రాష్ట్రమైనార్టి మోర్చా అధ్యక్షులు రావూక విమల్‌కుమార్, జిల్లా మైనార్టి మహిళా మోర్చా అధ్యక్షులు గుండెబోయిన నాగమణి, నాయకులు అజ్మీరరాము, తోడేటి నాగరాజు, జంపాలశ్రీను, వెంగలి బుచ్చిబాబు, దేవా, గణేష్, నరేష్, చిరంజీవి, వీరస్వామి, వీర్యానాయక్, పిచ్చయ్య, హరి, తదితరులున్నారు.

## మంత్రి శ్రీనివాసరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన నాయకులు

గార్ల, ఫిబ్రవరి28 (ప్రభాతవార్త):

రాష్ట్ర గృహనిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని ఖమ్మం పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో బుధవారం మండల కాంగ్రేస్‌పార్టీ సీనియర్ నాయకులు, మండల నాయకులు



మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈసందర్భంగా నాయకులు మంత్రి శ్రీనివాసరెడ్డికి పుష్పగుచాలు అందించి, పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా మండల ప్రధానసమస్యలు, ప్రజాసమస్యలను మంత్రి దృషికి తీసుకెళ్ళి వివరించినట్లు, ఈవిషయమై సానుకూలంగా స్పందించి మండల సమస్యల పరిష్కారానికి కృషి చేయడమే కాక మండలానికి అండగా ఉంటానని హమి ఇచ్చినట్లు వారు తెలిపారు. మంత్రి శ్రీనివాసరెడ్డిని, జిల్లా అధ్యక్షులు దుర్గారావు, జిల్లా యూత్ నాయకులు రామిరెడ్డి చరణ్‌రెడ్డి, పలు రాష్ట్రకాంగ్రేస్ నాయకులను కలిసిన వారిలో కాంగ్రేస్ నాయకులు సూరపురెడ్డి వెంకటరెడ్డి, బీరవెల్లి మోహన్‌రెడ్డి, కొనకంచి రామకృష్ణ, కొనతం సత్యనారాయణరెడ్డి, బాణోత్ అర్జునా, జర్పుల భీముడునాయక్, టిడిపి యలమరెడ్డి కృష్ణారెడ్డి, గుగులోత్ వీర్యా, మొరం నవీన్, చింతలశ్రీను, అజ్మీర బాబురావు, బూక్య బన్ని, తదితరులున్నారు.

## ప్రజలకిచ్చిన హామీలు నెరవేర్చడమే కాంగ్రేస్ ప్రభుత్వ లక్ష్యం

గార్ల, ఫిబ్రవరి28 (ప్రభాతవార్త):

కాంగ్రేస్ పార్టీని నమ్ముకొని గెలిపించి ప్రజాప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన కాంగ్రేస్ ప్రభుత్వం ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను మాటత ప్పకుండా, మడిమే తిప్పకుండా నెరవేర్చి రాష్ట్రప్రజల



సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రేస్ ప్రభుత్వం పనిచేస్తుందని పిఏసిఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, జడ్పిటిసి జాటోత్ ఝాన్సిలక్ష్మీ, పార్టి జిల్లా నాయకులు గుండా వెంకటరెడ్డి అన్నారు. హమీ ఇచ్చిన ఆరుగ్యారంటీ పథకాలలో గృహజ్యోతి, గృహలక్ష్మీ పథకాలను రాష్ట్రముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంబించిన సందర్భంగా స్థానిక మండల పార్టి కార్యాలయంలో సోనియాగాంధి చిత్రపటానికి జడ్పిటిసి జాటోత్ ఝాన్సిలక్ష్మీ, శంషాద్‌బేగం, నాయకులు పాలాభిషేకం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతు 10లక్షల ఆరోగ్యభీమా పథకం, ఆర్టీసి బస్సుల్లో మహిళలకు ఉచితప్రయాణం పథకాలను ప్రభుత్వం ఏర్పడగానే ప్రారంభించి ఇందిరమ్మరాజ్యం మంటే కాంగ్రేస్ ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకొని తీరుతుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిరూపించారన్నారు. దశలవారిగా ఆరుగ్యారంటీ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుందని ప్రజాసంక్షేమమే కాంగ్రేస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈకార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రసిడెంట్ తాళ్ళపల్లి కృష్ణగౌడ్, నాయకులు కోలకుమార్‌గౌడ్, మాన్‌సింగ్, పల్లానర్సయ్య, పిల్లలమర్రి వీరస్వామి, మాళోత్ కిషన్, భూక్యారాంకుమార్, ఏసుమల్ల రాజశేఖర్, మోహన్‌నాయక్, చిన్ని, బొడ్డు నరసింహరావు, తదితరులున్నారు.

## ఎంపి కవితను మర్యాదపూర్వకంగా కలిసిన ప్రజాప్రతినిధులు

గార్ల, ఫిబ్రవరి28 (ప్రభాతవార్త):

మహబూబాబాద్ పార్లమెంటు సభ్యురాలు మాళోత్ కవితను ప్రజాప్రతినిధులు, మండల పార్టి నాయకులు, ప్రముఖులు, మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. అత్తంటివారి స్వగ్రామమైన మండల పరిధి సీతంపేట గ్రామంలో పలుకార్యక్రమాలకు హాజరైన కవితను మర్యాదపూర్వకంగా కలుసుకొని గార్ల రైల్వేస్టేషన్ ప్రదానసమస్యలను ఆమే దృష్టికి తీసుకెళ్ళి వినతిపత్రం అందించి వివరించారు. స్థానిక రైల్వేస్టేషన్‌లో ప్లాట్‌ఫాంలపై డిస్‌ప్లేబోర్డులను, అభివృద్ధికి కృషి చేయాలని, శాతవాహన ఎక్స్‌ప్రెస్, ఇంటర్‌సిటి ఎక్స్‌ప్రెస్‌ల నిలుపుదలకు కృషి చేయాలని కోరినట్లు వారు తెలిపారు. ఈసందర్భంగా ఆమే సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి నావంతు కృషి చేస్తానని హమీ ఇచ్చినట్లు తెలిపారు. బిఆర్ఎస్ రాష్ట్రనాయకులు, సీతంపేట వాస్తవ్యులు గట్టు రామచంద్రరావు ఈసందర్భంగా ఆమేతోపాటు కలుసుకున్నారు. ఈకార్యక్రమంలో ఎంపిటిసి శలీంశెట్టి రమేష్, మండల కోఆప్షన్ సభ్యులు ఖదీర్‌బాబా, టిఆర్ఎస్ నాయకులు పానుగంటి రాధాకృష్ణ, సంగిశెట్టి ప్రభాకర్, రైల్వేస్టేషన్ అభివృద్ధి కమిటి మండల ప్రముఖులు కందునూరి ఈశ్వరలింగం, సీతంపేట గ్రామపెద్దలు, పార్టి నాయకులు, కార్యకర్తలు, తదితరులున్నారు.



## పంటలను పరిశీలించిన వ్యవసాయ శాస్త్రవేత్తలు

మహబూబాబాద్,ఫిబ్రవరి28,(ప్రభాతవార్త)



మండలంలోని బాబునాయక్ తండాకు చెందిన రైతులు తమకు నకిలీ విత్తనాలు విక్రయించారని గత మూడు రోజుల క్రితం ధర్నా చేసిన విషయం విదితమే. ఈ సందర్భంగా వరి విత్తనాలు ఆర్.ఎన్.ఆర్ 15048 రకం విత్తనాలు నకిలీవని వారు మండల వ్యవసాయ అధికారి తిరుపతి రెడ్డికి పిర్యాదు చేయగా ఈ మేరకు బుధవారం ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన సంస్థ వరంగల్ నుండి శాస్త్రవేత్తలు వచ్చి వరి పోలాలను పరిశీలించారు. అనంతరం రైతులతో మాట్లాడుతూ విత్తనాలు కొనుగోలు చేసిన తేది, వరి నారుపోసిన తేదీ, ఎరువుల వాడకం విషయాలను అడిగి తెలుసుకున్నారు. మొక్కల కాడలను, వరి కంకులను పరిశీలించారు. సంబందిత నివేదికను వారం రోజుల్లోపు జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయానికి పంపించడం జరుగుతుందన్నారు. ఈ పరిశోధనలో వరి శాస్త్రవేత్త ప్లాంట్ బ్రీడర్ (ఆర్.ఎ.ఆర్.ఎస్ వరంగల్) శాస్త్రవేత్త బి.సతీష్‌చంద్ర, కెవికె మల్యాల కోఆర్డినేటర్ మాలతి, మహబూబాబాద్ డివిజన్ ఎడిఎ ఎం.లక్ష్మినారాయణ, ఎవో తిరుపతిరెడ్డి, రైతులు రాందాస్, సొంమ్లా, బాసు తదితరులు పాల్గొన్నారు.

## దేశ పురోగతికి సైన్స్ ఎంతగానో ఉపయోగం

ప్రభాతవార్త‌ప్రతినిధి-హన్మకొండ:



సైన్స్ టెక్నాలజీ అనేది దేశ పురోగతికి ఎంతగానో దోహదపడుతుందని రాష్ట్ర పర్యావరణ అటవీ, టెన్నాలజీ ప్రిన్సిపాల్ సెక్రటరీ ఏ.వాణిప్రసాదన అన్నారు. బుధవారం హనుమకొండ వడ్డేపల్లిలోని ప్రభుత్వ పింగిళి డిగ్రీ కళాశాలలో తెలంగాణ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ ట్రైనింగ్ అండ్ రిసెర్చ్ ఇన్స్టిట్యూట్ ఆధ్వర్యంలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర పర్యవరణ, అటవీ, టెక్నాలజీ ప్రిన్సిపాల్ సెక్రటరీ ఏ.వాణిప్రసాద్ జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్, తదితరులు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర పర్యవరణ, అటవీ, టెక్నాలజీ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ ఎ.వాణి, ప్రసాద్ మాట్లాడుతూ జీవన విధానంలో సైన్స్ ఒక భాగమని అన్నారు. ఏదైనా ఒక విషయాన్ని లోతుగా తెలుసుకునేందుకు సైన్స్ అనేది తోడ్పడుతుందన్నారు. సైన్స్ టెక్నాలజీలో దేశం మరింత ముందుకెళ్తుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సైన్స్ టెక్నాలజీకి అధిక ప్రాధాన్యత నిస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ మెంబర్ సెక్రటరీ మారుపాక నగేష్, ప్రభుత్వ పింగిళి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.బి.చంద్రమౌళి, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులను అభినందించిన బిసిటీయు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు

ప్రభాతవార్త-సుబేదారి:

వరంగల్ నగరంలోని ప్రభుత్వ ప్రైమరి పాఠశాల రైల్వే గేటులో సైన్స్ ఎగ్జిబిట్‌లను ప్రదర్శించిన చిన్నారులను బీసీటీయు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు పెరుమాండ్ల సాంబమూర్తి అభినందించారు. జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు నర్సింహులు పర్యవేక్షణలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రైమరి పాఠశాల స్థాయిలోని చిన్నారులను సైన్స్ పట్ల అవగాహన పెంచుతున్న ఉపాధ్యాయులు అభినందనీయులని కొనియాడారు. అనంతరం ఉత్తమ ఎగ్జిబిట్లకు ప్రధానోపాధ్యాయులు బహుమతులు ప్రధానం చేశారు. అలాగే ఎగ్జిబిట్లను ప్రదర్శించిన విద్యార్థులందరికి పెన్నులను బహూకరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజేష్, ఉపాధ్యాయినిలు విద్యార్థులు పాల్గొన్నారు.

# జాతర ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించాలి

**-ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే రామచంద్రునాయక్**

కురవి,ఫిబ్రవరి28,(ప్రభాతవార్త)

భద్రకాళి సమేత వీరభద్రస్వామి వారి కళ్యాణోత్సవం సందర్భంగా జాతర పనులను పకడ్బందీగా నిర్వహించాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ జాటోతు రామచంద్రునాయక్ అన్నారు. బుధవారం జాతర ఏర్పాట్లపై ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ జాతరకు భక్తులు పెద్దసంఖ్యలో హాజరవుతారని వారికి ఎలాంటి అసౌకర్యం కలుగకుండా చూడాలన్నారు. విద్యుత్‌కు



అంతరాయం లేకుండా విద్యుత్ అధికారులు, ట్రాఫిక్‌కు అంతరాయం కలుగకుండా పోలీసులు ఏర్పాట్లు చేయాలన్నారు. రోడ్ల చుట్టుప్రక్కల ఉన్న చెట్లను తొలగించి రోడ్లను శుభ్రం చేయాలన్నారు. భక్తులకు సౌకర్యంగా ఆర్టీసీ ఆధ్వర్యంలో పలు బస్సులను వివిధ రూట్‌లలో ఏర్పాటు చేయాలన్నారు. వైద్యఆరోగ్యశాఖ సిబ్బంది అందుబాటులో ఉండాలన్నారు. భక్తులకు మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని మిషన్ భగీరథ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో ఈవో సత్యనారాయణ, ఎంపిడివో వీరబాబు, తహశీల్దారు సునిల్‌రెడ్డి, డిఎస్పి తిరుమలరావు, ఎంపిపి గుగులోతు పద్మావతిరవినాయక్, నాయకులు అంబటి వీరభద్రం, బాలగాని శ్రీనివాస్‌గౌడ్, నారాయణ రాజేంద్రకుమార్, చిన్నం గణేష్, అవిరె మోహన్‌రావు, బాదే వీరభద్రం, వీరన్న, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు

**- ఇంటర్ పరీక్షలకు 210మంది గైర్హాజరు**

జనగామ టౌన్, ఫిబ్రవరి28 (ప్రభాతవార్త) :

జనగామ జిల్లా వ్యాప్తంగా 18పరీక్షా కేంద్రాలలో బుధవారం నుంచి ఇంటర్మీడియట్ థియరీ పరీక్షలు ప్రారంభమైనట్లు డీఐఈవో భైరి శ్రీనివాస్ తెలిపారు. ఈసందర్భంగా జనగామ పోలీస్‌స్టేషన్‌లో డీఐఈవో శ్రీనివాస్ చీఫ్‌సూపరింటెండెంట్స్, డిపార్ట్మెంటల్ అధికారులకు తగు సూచనలు సలహాలు చేశారు. జిల్లాలో మొత్తం 18పరీక్షా కేంద్రాలకు హాజరు కావాల్సిన జనరల్ విద్యార్థుల సంఖ్య 3335 ఉండగా 3253మంది విద్యార్థులు మాత్రం హాజరయ్యారని, 82మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు తెలిపారు. ఒకేషనల్ పరీక్షలకు 1275మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 1147మంది విద్యార్థులు హాజరు కాగా, 128మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు తెలిపారు. మొత్తం జనరల్, ఒకేష నల్ పరీక్షలకు సంబంధించి 4610మంది విద్యా ర్థులు హాజరు కావాల్సి ఉండగా 4400మంది విద్యార్థులు హాజరు కాగా, 210మంది విద్యార్థులు గైర్హాజరు కాగా 95.44శాతం మంది



హాజరైనట్లు తెలిపారు. కాగా, దేవరుప్పులలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీలో పరీక్షలలో ఒకరు మాల్‌ప్రాక్టీస్‌కింద బుక్ అయినట్లు తెలిపారు.

# సీఎం రేవంత్ వాఖ్యలపై కడియం ఫైర్

**మొదటి పేజీ తరువాయి :**

మగతనం గురించి మాట్లాడుతున్నావు.. అంటే మీ పార్టీ అధ్యక్షురాలు సోనియాగాంధీ, ప్రియాంకగాంధీని అవమానించినట్లేనా.... అని ప్రశ్నించారు. ఇదేనా నువ్వు నేర్చుకున్న సభ్యతా సంస్కారం అన్నారు. తెలంగాణలోని 17 ఎంపి స్థానాలను గెలుచుకొని నీ మగతనం ఏంటో నిరూపించుకో అని సవాల్ విసిరారు. రేవంత్‌రెడ్డి సీఎం కుర్చీ ఈనాం కింద రాలేదు. వారసత్వంగా రాలేదు. అంటున్నావని, కచ్చితంగా సీఎం కుర్చీ నీకు ఇనాం కిందనే వచ్చింది అన్నారు. కుటుంబ రాజకీయాలను ప్రోత్సహించింది కాంగ్రెస్ పార్టీ కాదా...? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ కుటుంబ రాజకీయాలపై మాట్లాడుతుంటే ప్రజలు నవ్వుకుంటున్నారని, ఇప్పటికీ కూడా ఇందిరా గాంధీ పేరు చెప్పింది. మీకు పూట గడవదని, కాంగ్రెస్ పార్టీకి ముఖ్యమంత్రిగా కాకుండా తెలంగాణ ప్రజలకు ముఖ్యమంత్రిగా వ్యవహరించాలన్నారు. గత పది సంవత్సరాల కేసీఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రాన్ని దేశానికి ఆదర్శంగా నిలిపారని, కాళేశ్వరం అంటే ఒక్క మేడిగడ్డ మాత్రమే కాదని, కాంగ్రెస్ పార్టీ కేవలం రాజకీయ లబ్దికోసమే కాళేశ్వరాన్ని వాడుకుంటున్నాన్నదన్నారు. కేశ్వరంపై నిపుణుల కమిటీతో విచారణ జరిపి బాధ్యులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలన్నారు. మేడిగడ్డను రిపేర్ చేయకుండా మొత్తం కొట్టుకుపోవాలనే దుర్మార్గపు ఆలోచనలో ఉన్నారని, వెంటనే మరమ్మత్తులు చేపట్టి రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా చిల్లర రాజకీయాలు, నీచ రాజకీయాలు మానుకొని ముఖ్యమంత్రి భాషను సవరించుకొని జాగ్రత్తగా మాట్లాడటం



నేర్చుకోవాలన్నారు. ఈ విలేకరుల సమావేశంలో వరంగల్ జిల్లా ఎంపీ పసునూరి దయాకర్, వరంగల్ జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్, చల్లా ధర్మారెడ్డి, బిఆర్ఎస్ నాయకులు నిమ్మగడ్డ వెంకటేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రిని కలసిన

# ఉద్యానవన శాఖ అధికారి

మహబూబాబాద్ నెహ్రుసెంటర్,ఫిబ్రవరి28,(ప్రభాతవార్త)

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావును బుధవారం జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సూర్యనారాయణ మర్యాదపూర్వకంగా కలిశారు. మహబూబాబాద్ జిల్లాలో మార్చి నెలలో జరిగే ఉద్యానవన అవగాహన సదస్సుకు రావాల్సిందిగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు ఆయిల్‌ఫామ్ సాగు విధానం ఏ విధంగా ఉందో అని రైతులు వల్లూరి కృష్ణారెడ్డిని అడుగగా ఆయిల్‌ఫామ్ సాగు రైతులకు ఎంతగానో మేలు జరుగుతుందన్నారు. ఈ పంట సాగుతో అధిక రాబడి వస్తుందని తద్వారా రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందుతారన్నారు. అంతేగాకుండా ఆయిల్‌ఫామ్ వేసిన మూడు సంవత్సరాల పాటు అంతరపంట సాగుచేసుకోవచ్చని మంత్రికి వివరించారు. ఆయిల్‌ఫామ్ వేసిన తర్వాత 35సంవత్సరాల పాటు దిగుబడి వస్తుందన్నారు. వారి వెంట రైతులు రావుల రంగారెడ్డి, రావుల చంద్రశేఖర్‌రెడ్డిలు ఉన్నారు.



# పేదింటి ఆడబిడ్డలకు అండ కాంగ్రెస్‌పార్టీ

**-ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే రామచంద్రునాయక్**

మరిపెడ,ఫిబ్రవరి28,(ప్రభాతవార్త)



తెలంగాణ రాష్ట్ర ఆడపడుచులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలుస్తుందని డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోతు రామచంద్రునాయక్ అన్నారు. బుధవారం మండలకేంద్రంలోని ఎంపిడివో కార్యాలయ సమావేశ మందిరంలో తహశీల్దారు సైదులు ఆధ్వర్యంలో మాజీమంత్రి పొరిక బలరాంనాయక్‌తో కలసి లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి,షాదీముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో అమలు చేసిన పథకాలను బిఆర్ఎస్ కాపి కొట్టిందన్నారు. ప్రతి పేదింటి ఆడబిడ్డకు ఆర్థికంగా భరోసా కల్పిస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. త్వరలోనే 1లక్ష 116లతో పాటు తులం బంగారాన్ని అందజేస్తామన్నారు. సబ్బండ వర్గాలకు అండగా నిలుస్తూ ఆరు గ్యారెంటీ పథకాలను దశలవారిగా అమలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు పెండ్లి రఘువీరారెడ్డి, యుగంధర్‌రెడ్డి, కె.రవీందర్‌రెడ్డి, అంబరీష, తాజుద్దిన్, రవి, సాయి, అజీజ్, ఐలమల్లు, విజయ్‌నాయక్ పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభం

గూడూరు, ఫిబ్రవరి 28, (ప్రభాతవార్త)



గూడూరులో బుధవారం ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. గూడూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పరీక్షా కేంద్రం ఏర్పాటు చేయగా ఆ కళాశాల విద్యార్థులతో పాటు మండలంలోని దామరవంచ గిరిజన బాలుర గురుకుల కళాశాల, మర్రిమిట్టలోని జ్యోతిబాపూలే బాలికల గురుకుల కళాశాలలకు చెందిన ప్రథమ సంవత్సర విద్యార్థులు తొలిరోజు పరీక్షలు రాసారు. మొత్తం ఈ కేంద్రంలో బుధవారం 226 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కావాల్సి ఉండగా 8 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు సూపరిండెంట్ సుమన్ తెలిపారు. ఇదిలా ఉండగా ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని గూడూరు సిఐ రాజునాయక్, ఎస్ఐ సిహెచ్ నగేష్‌లు సందర్శించి బందోబస్తు ఏర్పాట్లు పరిశీలించారు. కాపీయింగ్ పాల్పడినా, అందుకు ప్రోత్సహించినా వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు.

# పల్స్‌పోలియో కార్యక్రమానికి సహకరించాలి

గూడూరు, ఫిబ్రవరి 28, (ప్రభాతవార్త)

వచ్చే నెల 3 నుండి మూడు రోజుల పాటు మండలంలో నిర్వహించనున్న జాతీయ పల్స్‌పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు సహకరించాలని మండలంలోని అయోధ్యాపురం, తీగలవేణి పిహెచ్‌సిల వైద్యాధికారులు యమున, రాంబాబు విజ్ఞప్తి చేసారు. అయోధ్యాపురం పిహెచ్‌సి ప్రాంగణంలో బుధవారం పల్స్‌పోలియో మండల టాస్క్‌ఫోర్స్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి తహసిల్దార్ శ్వేత, ఎంపిడిఓ వీరస్వామిలు హాజరు కాగా మండలంలో పల్స్‌పోలియో లక్ష్యాలను సాధించే దిశగా వైద్య సిబ్బంది పూర్తి స్థాయిలో కృషి చేస్తారని, ప్రజలు కూడా ఇందుకు తమ పూర్తి సహాయ సహకారాలు అందజేయాలని కోరారు. అనంతరం నూతనంగా మండలంలో బాధ్యతలు చేపట్టిన తహసిల్దార్ శ్వేత, ఎంపిడిఓ వీరస్వామిలను వైద్యాధికారుల ఆధ్వర్యంలో సిబ్బంది సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.



# పరకాలలో పొలిటికల్ వార్

**మొదటి పేజి తరువాయి :**

గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో రెండు పర్యాయాలుగా మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ప్రతినిధ్యం వహిస్తున్న పరకాల నియోజకవర్గంలో చల్లా అనుచరులు అడిందే ఆట పాడిందే పాట అన్న చందంలా అధికారంలో ఉందనే అహంతో ప్రతిపక్ష పార్టీ కార్యకర్తలు, నాయకులపై దౌర్జన్యాలకు పాల్పడటే కాకుండా కాంగ్రెస్ కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టించిన సంఘటనలు కోకొల్లలు. గత ప్రభుత్వంలో అధికార పార్టీ అండదండలతో భూకబ్జాలు సెటిల్మెంట్లు చేయడమే కాకుండా ఎదురుతిరిగిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను అనిచివేయడమే కాకుండా కులాల పేరుతో దూషించి పాత్రికేయులపై దౌర్జన్యం చేసిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పరకాల నియోజకవర్గం అంటేనే కొండా దంపతుల అడ్డాగా ఉండేది.



గతంలో చల్లా చేతులో ఓటమి పాలైన కొండా దంపతులు నియోజకవర్గాన్ని వదిలి రావడం వారు వరంగల్ తూర్పుపై ఫోకస్ పెట్టడంతో కొండా దంపతులనే నమ్ముకున్న కాంగ్రెస్ కార్యకర్తలు, అనుచరులు బిఆర్ఎస్ నాయకులు చేస్తున్న అరాచకాలను ఎన్నో భరించారు. మినీ మేడారంగా పేరుగాంచిన అగ్రంపహాడ్ సమ్మక్క-సారలక్క జాతరలో నాడు ఉమ్మడి ఆంధ్రప్రదేష్‌లో కొండా దంపతులు, కొండా మురళీధర్‌రావు అమ్మానాన్నల జ్ఞాపకార్థం ఎకరం స్థలాన్ని సొంతంగా కొనుగోలు చేసి జాతర అభివృద్ధికి బహుమతిగా నాడు ఇచ్చారు. కొండా మురళీధర్‌రావు అమ్మానాన్నల విగ్రహాలను ఏర్పాటు చేయగా అట్టి విగ్రహాలను అపహాస్యం చేస్తూ చల్లా ధర్మారెడ్డి అనుచరులు విగ్రహాలను తొలగించడానికి యత్నించగా కొండా అనుచరులు, కాంగ్రెస్ కార్యకర్తలు అడ్డుకోవడంతో నాడు ఉద్రిక్తత పరిస్థితులకు దారితీసింది. నియోజక వర్గం లోని ఆత్మకూరు, గీసుగొండ, సంగెం, దామెర, నడికూడ, పరకాల మండలాల్లో కాంగ్రెస్ కార్యకర్తలను బిఆర్ఎస్ నేతలు అనేక ఇబ్బందులకు, ఇక్కట్లకు గురిచేసినప్పటికి కొంత మంది పార్టీ మారడం కొం మరికొంత మంది అలాగే నిర్బంధానికి తట్టుకొని నిలబడ్డారు. కాగా రేవంత్‌రెడ్డి పీసీసీ పగ్గాలు చేపట్టి తర్వాత కాంగ్రెస్ కార్యకర్తల్లో నూతన ఉత్తేజం రావడమే కాకుండా అనూహ్య పరిణామాల మధ్య కొండా సురేఖ, కొండా మురళీధర్‌రావులు కాని పరకాలకే వస్తారనే



ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో రేవూరి ప్రకాష్‌రెడ్డి తెరపైకి రావడం అసెంబ్లీ ఎన్నికల్లో చల్లా ధర్మారెడ్డి ఓడిపోవడం తెలిసిందే. నాడు అడ్డు అదుపు లేకుండా మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి వారి అనుచరులు చేసిన పాపాలు ఊరికే పోవు అన్నట్లుగా బిఆర్ఎస్ నేతలకు మెడకు చుట్టుకుంటున్నాయి. ఇటీవలే జరిగిన అగ్రంపహాడ్ మేడారం సమ్మక్క-సారలమ్మ జాతరలో తాము ఇంకా అధికారంలో ఉన్నామని భావించిన మాజీ ఎమ్మెల్యే చల్లా అనుచరులు స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి జాతర పర్యవేక్షణలో ఉన్న సందర్భంగా చల్లా అనుచరులు రెచ్చిపోయి నినా దాలు చేయడం పోలీసులను సైతం నెట్టి వేయడంతో పరకాల నియోజక వర్గంలో పొలిటికల్ వార్ మొదలైంది. కానిస్టేబుల్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు చల్లా అనుచరులపై చట్టపరమైన చర్యలు పోలీసులు తీసుకున్న నేపథ్యంలో అధికార పార్టీకి వంత పాడుతున్నారని తమ కార్యకర్తలపై థార్డ్ డిగ్రీ ఉపయోగించారని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ప్రెస్‌మీట్ పెట్టి పోలీసులకు ఆరోపణలు చేయడమే కాకుండా రాష్ట్ర బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సిరిసిల్ల ఎమ్మెల్యే మాజీ మంత్రి కేటిఆర్ దృష్టికి తీసుకెళ్లడంతో ఓరుగల్లు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పరకాల సంఘటన రాజకీయ దుమారం లేచింది. ఇడవమంటే పాముకు కోపం కరువమంటే కప్పకు కోపం అన్న చందంగా పోలీసులు ఇరు పార్టీల మధ్య పావులుగా మారారు. కాగా బిఆర్ఎస్ పది సంవత్సరాల పరిపాలనలో కాంగ్రెస్ కార్యకర్తలపై పోలీసుల చేత అక్రమ నిర్బంద కేసులు పెట్టించి బిఆర్ఎస్ నేతలు దౌర్జన్యం చేసిన సంఘటన కంటే ఇది ఎక్కువేమి కాదని పరకాల కాంగ్రెస్, కార్యకర్తలు నేతలు బహిరంగంగానే విమర్శిస్తున్నారు. ఓటమిని జీర్ణించుకోలేని బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే చల్లా వారి అనుచరులు రెచ్చగొడుతున్నారనే విమర్శలు పరకాల నియోజకవర్గంలో బాహాటంగా వినిపిస్తున్నాయి. పోలీసులు అరెస్టు చేసినా బిఆర్ఎస్ కార్యకర్తలు నాడు కొండా మురళీధర్‌రావు తల్లి దండ్రుల విగ్రహాలను గడ్డపారలతో కూల్చివేతకు యత్నించే వారు కావడం విశేషం! కాగా సమ్మక్క-సారక్క గద్దెల లోపలికి మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డితో చొచ్చుకొని వచ్చి జై చల్లా జై, బిఆర్ఎస్ అని నినాదాలు చేయడంతో పోలీసులు ప్రవేశం చేసి చదరగొట్టారని ఈ చెదురు ముదురు సంఘటనలో కానిస్లేబుల్‌పై దురుసుగా ప్రవర్తించి విధులకు ఆటంకాలు కల్పించారనే ఉద్దేశంతోనే



వారు అరెస్టు చేశామని పోలీసులు అధికారులు అంటున్నారు. కాగా రెండు పార్టీల మధ్య జరిగిన ఈ వ్యవహారం చిలికి, చిలికి గాలివానై అటు బీఆర్ఎస్ ఇటు అధికార కాంగ్రెస్‌ల మధ్య మాటల యుద్దాన్నే పెంచడమే కాకుండా, చివరికి ఆత్మకూరు ఎస్ఐని సస్పెండ్ చేసే స్థాయికి గొడవ ముదురగా ప్రశాంతంగా ఉన్న పరకాలలో రెండు పార్టీల మధ్య పొలిటికల్ వార్ మొదలైంది. స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి, వివాద రహితుడిగా పేరున్నప్పుడికి బిఆర్ఎస్ కావాలనే పోలీసులను రెచ్చగొట్టారని, ఇది కొండాకు, చల్లాకా వైరం...? లేదా వివాద రహితుడిగా పేరున్న రేవూరి ప్రకాష్‌రెడ్డిని అప్రతిష్టపాలు చేయడానికా.. ఇది బీఆర్ఎస్ వ్యూహమా....? అనే అనుమానారులు ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి అనుచరులు వ్యక్తం చేస్తున్నారు. ఈ సంఘటనలను బిఆర్ఎస్ పార్టీ తమకు అనుకూలంగా మలుచుకోవడానికి ప్రయత్నం చేస్తుందని అధికార కాంగ్రెస్ వర్గాలు ఆరోపిస్తున్నాయి. మరి ముందు ముందు ఏం జరుగుతుందో వేచి చూడాల్సిందే.

# పల్స్‌పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**- బల్దియా అదనపు కమిషనర్ అనిసుర్ రషీద్**

*వరంగల్ మున్సిపాలిటీ, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :*



పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బల్దియా అదనపు కమిషనర్ అనిసుర్ రషీద్ మెడికల్ అధికారులు, బల్దియా సిబ్బందికి సూచిం చారు. బుధవారం బల్దియా ప్రధాన కార్యాల యంలోని కౌన్సి ల్‌హాల్‌లో పల్స్ పోలియో నిర్వ హణ, ఏర్పాట్లపై ఆరోగ్య అధికారులు, బల్దియా సిబ్బందితో ఏర్పాటు చేసిన సమావేశంలో అదనపు కమిషనర్, ఆరోగ్య శాఖ ఉన్నతా ధికారులు హాజరై అవగాహన కల్పిం చారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయా ల్సిన అవసరం ఉందని, మార్చి 3వ తేదీన నిర్వ హించే కార్యక్రమంలో బల్దియా వ్యాప్తంగా ఉన్న 0-5 సంవత్సరాల చిన్నారులందరికి పోలియో వాక్సి నేషన్ జరిగేలా చూడాలని ఇందు కోసం వివిధ ప్రచార మాధ్యమాలు, స్వచ్ఛ ఆటోల ద్వారా విస్తృత ప్రచారం చేయించా లన్నారు. కార్యక్రమంలో సీఎంహెచ్‌వో డా.రాజేష్, డిప్యూటీ డీఎం అండ్ హెచ్‌వో డా.గోపా ల్‌రావు, సర్వేలేన్స్ మెడికల్ ఆఫీసర్ డా.ప్రశాంత్, వరంగల్ జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా.ప్రకాష్, హన్మకొండ జిల్లా ఇమ్మునైజేషన్ అధికారి డా.వాణిశ్రీ టీపీఆర్వో కోలా రాజేష్‌కుమార్‌గౌడ్ పాల్గొన్నారు.




# బల్దియాలో రెవెన్యూ సమస్యల మేళా..

*వరంగల్ మున్సిపాలిటీ, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :*



బల్దియాలో నిర్వహించిన రెవెన్యూ సమస్యల పరిష్కార మేళాలో బుధవారం కాశీబుగ్గ సర్కిల్ పరిధికి సంబంధించిన 5, కాజీపేట సర్కిల్ పరిధికి సంబంధించి 4 దరఖాస్తులు మొత్తం 9 దరఖాస్తులు స్వీకరించినట్లు అదనపు కమిషనర్ అనిసుర్ రషీద్ తెలిపారు. ప్రతీ బుధవారం బల్దియా ప్రధాన కార్యాలయంలో పన్నుల మేళా నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమంలో నూతన ఇంటినిర్మాణం, ఇంటిపన్ను, సవరణ, యజమాని పేరు, సవరణ, ఇంటినంబర్‌సవరణ, ఖాళీ స్థలానికి పన్నువిధింపు, ఇంటిపన్ను మార్పు తదితర సమస్యలపై దరఖాస్తు సమర్పిస్తే పరిష్కరిస్తామని అదనపు కమిషనర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సూప రింటెండెంట్ అనిల్, సీనియర్ అసిస్టెంట్ ఇజ్రాయిల్ పాల్గొన్నారు.

# ఆర్ట్స్ కళాశాలలో జాతీయ సైన్స్‌డే

*ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :*

హన్మకొండ సుబేదారిలోని కేయూ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో జాతీయ సైన్స్ డే కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య బన్న ఐలయ్య అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి స్థానిక ఎన్ఐటీ ఫిజిక్స్ విభాగం ఆచార్యులు డా.దినకర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ జాతీయ సైన్స్ దినోత్సవానికి ఒక ప్రత్యేకత ఉందని, దేశంలో మొట్టమొదటి నోబుల్ ప్రైజ్ గ్రహీత సీవీ.రామన్ జయంతి రోజు జాతీయ సైన్స్ దినోత్సవాన్ని జరుపుకోవడం 1986నుంచి మొదలైందని ఆయన తెలిపారు. వైస్‌ప్రిన్సిపాల్ ఆచార్య హనుమంతు, డాక్టర్ రాజు, కళాశాల పీఆర్వో డాక్టర్ ఆదిరెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సేంద్రీయ సేద్యంతో ఆర్థికాభివృద్ధి

**-యూజీసీ చైర్మన్ ప్రొఫెసర్ మల్లికార్జున్‌రెడ్డి**

*ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :*

మానవ మనుగడ అభివృద్ధి చెందాలంటే నిలకడ ఆర్థికాభివృద్ధి కీలకం అని యూజీసీ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ మల్లికార్జున్‌రెడ్డి అన్నారు. కేయూ వ్యాపార వాణిజ్య విభాగంలో లివరేజింగ్ సస్టైనబుల్ ఫైనాన్స్ ఫర్ ఎకనామిక్ డెవలప్‌మెంట్ -ఎమర్జింగ్ చాలెంజెస్ అండ్ సొల్యూషన్స్ అనే అంశంపై రెండురోజుల జాతీయ సదస్సు ముగింపు సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. సేంద్రీయ సేద్యం, ధ్వని ఆహార కాలుష్యం రహిత సమాజం, వ్యవసాయంలో తక్కువ ఎరువుల వాడకం ఎక్కువ దిగుబడిని పొందడం పర్యావరణం రక్షించే పద్ధతుల ద్వారా సుస్థిర ఆర్థికాభివృద్ధి సాధ్యమవుతుందని చెప్పారు. సెమినార్ డైరెక్టర్ ప్రొ.కట్ల రాజేందర్ మాట్లాడుతూ సదస్సుకు డెబ్బై వివిధ అంశాలపై వ్యాసాలు రావడం జరిగిందని తెలిపారు. ఈసెమినార్ ముఖ్య ఉద్దేశం నెరవేరిందని, వక్తలందరూ సుస్థిర ఆర్థికాభివృద్ధికి ఎంతో విలువైనసూచనలు చేశారన్నారు. కార్యక్రమంలో సీనియర్ ప్రొ.వరలక్ష్మీ, సెమినార్ అధ్యక్షులు ప్రొ.అమరవేణి మాట్లాడారు. కార్యక్రమంలో ప్రొ.రాజిరెడ్డి, ప్రొ.కృష్ణమాచారి, డా.నిరంజన్, డా.రవీందర్, డా.స్వామి, డా.ప్రసాద్, డా.కనకయ్య, డా.రాజు, డా.రమాదేవి, డా.సునీత, డా.సాయిశరణ్, డా.భాగ్యలక్ష్మీ, డా.ఫణి, డా.ప్రగతి, డా.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# దేవునిగుట్ట క్వారీ పనులు తక్షణమే ఆపాలి

## -బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు దుబ్బరాజశేఖర్‌గౌడ్



దేవరుప్పుల, ఫిబ్రవరి28 ప్రభాతవార్త : దేవునిగుట్టపై క్వారీపనులను తక్షణమే ఆపకుంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని జనగామ జిల్లా బీజేపీ ఉపాధ్యక్షుడు దుబ్బ రాజశేఖర్‌గౌడ్ హెచ్చరించారు. దేవరుప్పల మండలకేంద్రంలోని బీజేపీ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు కాసాని సత్తయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు రాజశేఖర్‌గౌడ్ హాజరై మాట్లాడుతూ దేవరుప్పుల మండలం కడవెండి గ్రామశివారు శ్రీవానకొండయ్య లక్ష్మీనర్సింహస్వామి (దేవునిగుట్ట) గుట్టపై క్వారీ పనులకు ఏడాదిక్రితం శ్రీకారం చుట్టగా ప్రజా ఆందోళనలతో బ్రేక్ పడగా తిరిగి మళ్లీ ప్రారంభించేందుకు చేసిన యత్నాలను గిరిజనులు అడ్డుకున్నారని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు దుబ్బరాజశేఖర్‌గౌడ్ తెలిపారు. మండలంలోని కడవెండి, ధర్మాపురం రెవెన్యూ పరిధిలోని వానకొండయ్య గుట్టపై క్వారీ ఏర్పాటు చేసుకోవడానికి బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోరోహిత్ మినరల్ గ్రానైట్ కంపెనీకి 25ఏళ్లపాటులీజుకు అనుమతి ఇచ్చారని లకావత్ తండా పరిధి 37సర్వే నంబరులోని సుమారు పదిఎకరాల పరిధి గుట్టపై 2022, అక్టోబరు 18న క్వారీ తవ్వకాలకు యంత్రాలు దింపగా పరిసర గ్రామాల రైతులు, ప్రజలు అడ్డుకుని తిప్పి పంపించినట్లు తెలిపారు. ఈ విషయంలో గుట్ట యంత్రాలను అడ్డుకుని పంపించిన గిరిజనులు, పూజారితోపాటు కడవెండికి చెందిన పలువురిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటి కేసునమోదైంది. దీంతో అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఇక్కడి ప్రజల అభీష్టం మేరకు అప్పటి మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పనులను నిలిపివేయించి లీజు రద్దు చేయడానికి ప్రభుత్వానికి సిఫారసు చేశారు. ఐతే ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ప్రకృతి సంపదను కాపాడుతామంటు ప్రస్తుత ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి, నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జి ఝాన్సీరెడ్డి హామీ ఇచ్చారు. ఎన్నికలు జరిగి రెండునెలలు కాకముందే సదరు క్వారీ కాంట్రాక్టర్లు ప్రభుత్వ అనుమతి ఉందంటూ మరోసారి గుట్టపై జేసీబీతో దిగగా తిరిగి స్థానికులు అడ్డుకున్నారని, క్వారీ పనులు తక్షణమే ఆపకుంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని రాజశేఖర్‌గౌడ్ హెచ్చరించారు. సమావేశంఒ నియోజకవర్గ కోకన్వీనర్ సుంకరనేని కోటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి వడపల్లి సోమన్న, గణేష్, అన్వేష్, రమేష్, కళ్యాణ్, బెల్లి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

**జనగామ వార్త**

## ఫుట్‌పాత్‌లను ఆక్రమిస్తే చర్యలు తప్పవు

### -ఏసీపీ దామోదర్‌రెడ్డి

జనగామ టౌన్, ఫిబ్రవరి28 ప్రభాతవార్త :



జనగామ జిల్లాకేంద్రంలోని ఫుట్‌పాత్‌లను ఆక్రమిస్తే చర్యలు తప్పవని ఏసీపీ దామోదర్‌రెడ్డి హెచ్చరించారు. బుధవారం ఏసీపీ దామోదర్‌రెడ్డి ఆదేశాల మేరకు జనగామ ట్రాఫిక్ ఎస్ఐ తిరుపతి, హెడ్‌కానిస్టేబుల్ కిషన్ సిబ్బందితో కలిసి జనగామ జిల్లాకేంద్రంలోని నెహ్రూపార్కు ఏరియా నుంచి బస్టాండ్‌కు వచ్చే రహదారులకు ఇరుపక్కల ఫుట్‌పాత్‌లను ఆక్రమించి నిర్వహిస్తున్న తోపుడుబండ్ల వ్యాపారులు, పండ్లు, కూరగాయలు, ఇతర చిల్లర వ్యాపారస్తులను తొలగించారు. అంతేగాకుండా ఫుట్‌పాత్‌లను ఆక్రమించి నిర్మించిన షెడ్లను, గోడలను సైతం జేసీబీ సాయంతో వాటిని తొలగింపచేశారు. అనంతరం ఏసీపీ మాట్లాడుతూ రహదారిపై ఇరుపక్కల చిల్లరవ్యాపారాలు పెరిగి వాహనాల రాకపోకలకు అంతరాయంతోపాటు ప్రమాదాలు సంభవించే అవకాశం ఉన్నందున ఫుట్‌పాత్‌లను ఎవరూ ఆక్రమించవద్దని, ఫుట్‌పాత్‌లను ఆక్రమించిన షాపు యజమానులపై కూడా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## పాఠశాలలో జాతీయ సైన్స్‌డే సంబరాలు

తరిగొప్పుల, ఫిబ్రవరి28 ప్రభాతవార్త :



మండలకేంద్రంలోని స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో సర్ సీవి.రామన్‌ను కొనియాడుతూ పిల్లలచే తయారుచేయబడిన ఎగ్జిబిట్స్ ప్రధానోపాధ్యాయుడు వాంకార్ రామచందర్ ఆధ్వర్యంలో ప్రదర్శించారు. పాఠశాలలోని 200మంది విద్యార్థులు గర్ల్స్ ఉన్నత పాఠశాల విద్యార్థులు వీక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సైన్స్ దయాగ్రమన, డ్రాయింగ్ కాంపిటీషన్, క్విజ్ కాంపిటీషన్, సైంటిస్టుల గురించి ఉపన్యాస పోటీలు నిర్వహించారు. అన్ని అంశాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందచేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యులు రజని, యాదగిరి, చిరంజీవులు, ప్రవీణ్, నర్సయ్య, యూసఫ్, నీరజ, సుల్తానాబేగం, జోసెఫ్, బేబి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## వనదేవతలకు తిరుగువారం మొక్కులు అప్పగింత

చిల్పూర్, ఫిబ్రవరి28 ప్రభాతవార్త : చిల్పూర్ మండలంలోని లింగంపల్లి, శ్రీపతిపల్లి, చిల్పూర్ గ్రామాలలో వెలసినటువంటి శ్రీసమ్మక్క సారలమ్మ అమ్మవార్లకు బుధవారం భక్తులు అధికసంఖ్యలో పాల్గొని మొక్కులు సమర్పించుకున్నారు. బీజేపీ బూత్ అధ్యక్షులు వద్దుల కుమార్, భరత్, శ్రావణ్, డాక్టర్ సతీష్, సంపత్, అశోక్, ఊరడి రమేష్, మాజీసర్పంచ్ ఏదునూరి రవీందర్, కందకోలు బాలరాజు, ఊరడి రాజు, కోయవారు తదితరులు పాల్గొన్నారు.



## హైమాస్‌లైట్లను ప్రారంభించిన జడ్పీటీసీ వంశీధర్‌రెడ్డి

లింగాలఘణపురం, ఫిబ్రవరి28 ప్రభాతవార్త :



లింగాలఘణపురం మండలకేంద్రంలోని పలు గ్రామాలలో ఎంపి నిధులతో ఏర్పాటు చేసిన హైమాస్‌లైట్లను బీఆర్ఎస్‌పార్టీ రాష్ట్ర యువనాయకులు, జడ్పీటీసీ గుడివంశీధర్‌రెడ్డి ప్రారంభించారు. బుధవారం మండలంలోని పటేల్‌గూడెం, వనపర్తి, మాణిక్యాపురం గ్రామాలలో వరంగల్ ఎంపీ పసునూరి దయాకర్‌కు చెందిన రూ.14లక్షల నిధుల వ్యయంతో గ్రామానికి రెండుచొప్పున హైమాస్‌లైట్లను ఏర్పాటు చేయగా స్థానిక జడ్పీటీసీ గుడివంశీధర్‌రెడ్డి వాటిని ప్రారంభించారు. పాక్స్ చైర్మన్ మల్గం శ్రీశైలం, ఎంపీటీసీ కేమిడి భిక్షపతి, గోలిరాజిరెడ్డి, మాజీసర్పంచ్‌లు దూసరి గణపతి, బోయినిరాజు, పొన్నాల శేఖర్‌రెడ్డి, కద్దూరి సోమిరెడ్డి, గుర్రం బాలరాజు, చౌదరపల్లి విజయ్ భాస్కర్, గ్రామశాఖ అధ్యక్షులు పెండ్లి కరుణాకర్, డాక్టర్ సుధీర్, కాఠం కుమార స్వామి, ఉప్పల మధు, మాజీసర్పంచ్ ఉంగరాల శ్రీధర్, ఎడ్లరాజు, సుదర్శన్‌రెడ్డి, పొన్నాల రాజు, ఋషిగంపల అంజనేయులు, ఎదునూరి వీరయ్య, కేమిడి యాదగిరి, కారంపూడి చంద్రయ్య, శ్రీనివాస్ ెడ్డి, జంపన్న, శ్రీను, పెంతల కుమార్, పెండ్లిఅశోక్ తదితరులు పాల్గొన్నారు.

## కుట్టుమిషన్ వృత్తిదారులను ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలి

పాలకుర్తి, ఫిబ్రవరి28 ప్రభాతవార్త :



పాలకుర్తి మండల కేంద్రంలో కుట్టుమిషన్ వృత్తిదారులను ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకో వాలని సామాజికంగా ఆర్థికంగా వెనుకబడిన మేరు కులస్తులను బీసీ-ఏలో చేర్చాలని మేరు సంఘం మండల అధ్యక్షులు కీర్తి రాజ్‌కమల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కుట్టుమిషన్ సృష్టికర్త విలియమ్ ఎలియాస్ హో జన్మదినంను పురస్కరించుకుని టైలర్స్ డే వేడుకలను మేరుసంఘం భవనంలో ఏర్పాటుచేయగా కీర్తిరాజ్ కమల్ మేరు కులదైవం శ్రీశ్రీశ్రీ జగిరి శంకర దాసమయ్య, విలియమ్ ఎలియాస్ హో చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సోమవెంకన్న, జిల్లా సహాయ కార్యదర్శి సోమసత్యం, మండల ప్రధాన కార్యదర్శి కొత్తకొండ వాసు, మండల సహాయ కార్యదర్శి గూడూరు లెనిన్, మండల ఉపాధ్యక్షులు సోమ సోమరాములు, పొడిశెట్టి ప్రభాకర్, సోమనర్సయ్య, గూడూరు నరేష్, వీరస్వామి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## దేవాదుల ప్రాజక్టు నీళ్ల ద్వారా చెరువులు, కుంటలు నింపాలి

రఘునాథపల్లి, ఫిబ్రవరి28 ప్రభాతవార్త :



మండలంలోని చెరువులను కుంటలను దేవాదుల ప్రాజెక్టు ద్వారా నీటిని నింపి రైతుల పంటలకు నీరు అందించాలని సీపీఎం రఘునాథపల్లి మండల కార్యదర్శి గంగాపురం మహేదర్, జిల్లా కమిటీ సభ్యులు పొదల నాగరాజు డిమాండ్‌చేశారు. బుధవారం సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో దేవాదుల ప్రాజెక్టు ద్వారా చెరువులను, కుంటలను నింపాలని కోరుతూ రఘునాథపల్లి తహీసల్దార్ యుగేంధర్‌కు మెమోరాండం అందచేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మండలంలో ఉన్న చెరువులు, కుంటలను నింపి ఎండిపోతున్న పంటలకు నీరు అందించి రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్‌చేశారు. అదేవిధంగా గతంలో వడగండ్ల వాన ద్వారా వేలాది ఎకరాల పంటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందలేదని, ఇప్పటికైనా కొత్తగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం వడగండ్ల వాన ద్వారా పంటలు నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.50వేలు నష్టపరిహారం అందించాలని కోరారు. లేనిపక్షంలో రైతన్నలను సమీకరించి ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఎం మండల నాయకులు శాగ సాంబరాజు, రవి, ఐలయ్య, రాజు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

బచ్చన్నపేట, ఫిబ్రవరి28 ప్రభాతవార్త :



మండలం లోని నారాయ ణపూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠ శాల ప్రధానోపాధ్యాయులుగా పాకాల రాము, జిల్లా విద్యాధికారిగా జంగిటి ప్రణీత వ్యవహరించారు. అనంతరం జరిగిన సమావేశానికి పాఠశాల హెచ్ఎం చంద్రశేఖర్‌రావు అధ్యక్షత వహించి మాట్లాడుతూ ప్రతీ ఒక్కరి జీవితంలో హైస్కూల్ విద్య ఎంతో అపురూపమైందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులుగా మధుమోహన్, జాహ్నవి, సాయికిరణ్, రక్షిత, భవిష్య, మౌనిక, శివకుమార్, సంధ్య, లక్ష్మణ్, పీఈటీగా కొండం భరత్, ఆఫీస్ సబార్డినేట్‌గా కె.ప్రణయ్ వ్యవహరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు జీవనకుమారి, మాధవి, కృష్ణకళ, ఆదేశ్ పాల్గొన్నారు.

# ఘనంగా నేషనల్ సైన్స్ డే కార్యక్రమం

**నర్సంపేట, ఫిబ్రవరి 28,(ప్రభాతవార్త)**

బాలాజీ విద్యాసంస్థలలో భాగమైన అక్షర ద స్కూల్ మరియు బిట్స్ స్కూల్లో నేషనల్ సైన్స్ డే ను పురస్కరించుకొని బుధవారం విజ్ఞాన ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు వివిధ రకాల సైన్స్ కు సంబంధించిన అంశాలను చార్ట్ మరియు ఎక్సిబిట్స్ రూపంలో ప్రదర్శించారు.






ముఖ్యంగా జీర్ణక్రియ వ్యవస్థ, అడవుల నరికివేత, వాతావరణ కాలుష్యం, ప్లాస్టిక్ వాడకం వలన కలిగే నష్టాలు, కూరగాయలు, ఆకు కూరలు, పండ్లు తినడం వలన లభించే పోషక విలువల గురించి, వాతావరణ కాలుష్య నివారణ పలు ప్రాజెక్టులపై విద్యార్థులు వివరించారు. అదేవిధంగా ఆదిత్య ఎల్-1, చంద్రయాన్ 3 వంటి అంశాలపై ప్రాజెక్టులను ప్రదర్శించి వాటి యొక్క ప్రాముఖ్యతను వివరించిన తీరు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బాలాజీ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ ఏ.రాజేంద్రప్రసాద్ హాజరై మాట్లాడుతూ విద్యార్థులు సైన్స్ పట్ల అవగాహన కలిగి ఉండి, శాస్త్రీయ,సాంకేతిక పరిజ్ఞానంపై ఆసక్తి పెంపొందించుకోవాలని అన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన ఎక్సిబిట్స్ లను తిలకించి వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ డాక్టర్ ఏ.వనజ, ప్రిన్సిపాల్ జ్యోతి, సెక్రెటరి డాక్టర్ రాజేశ్వర్ రెడ్డి, సిఏవో సురేష్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రామ్‌రాజ్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**ప్రభుత్వ డిగ్రీ కళాశాల(అటానమస్)లో....**

ప్రభుత్వ డిగ్రీ కళాశాల(అటానమస్) నర్సంపేట కళాశాలలోని అన్ని సైన్స్ విభాగాలు కలిసి ఘనంగా జాతీయ విజ్ఞాన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మల్లం నవీన్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ప్రిన్సిపాల్ మల్లం నవీన్ మరియు కళాశాల సిబ్బంది చంద్రశేఖర్ వెంకట్ రామన్ చిత్రపటానికి పూలమాల వేశారు మరియు వారు సైన్స్ రంగంలో చేసిన పరిశోధనల గురించి చర్చించారు. ప్రిన్సిపాల్ మల్లం నవీన్ మాట్లాడుతూ తమిళనాడుకు చెందిన ప్రఖ్యాత భౌతిక శాస్త్రవేత్త చంద్రశేఖర్ వెంకట్ రామన్ 1928 ఫిబ్రవరి 28న రామన్ ఎఫెక్ట్ సిద్ధాంతాన్ని కనుగొన్నరని తెలిపారు .సైన్స్ డే పురస్కరించుకొని కళాశాలలో విద్యార్థిని విద్యార్థులు కొరకు వ్యాస రచన పోటీ, వక్తృత్వ పోటీ, సెమినార్, పోస్టర్ ప్రెసెంటేషన్, క్విజ్ పోటీ, కవిత రచన, పాటల పోటీ లాంటి అనేక పోటీలు నిర్వహించామని తెలిపారు. అన్ని పోటీలలో విద్యార్థిని విద్యార్థులు చాలా ఉత్సాహంగా పాల్గొన్నారు.



**నెక్కొండలో.....**

నెక్కొండ మండల కేంద్రంలోని విద్యోదయ గురుకుల పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం సంబురాలు ఘనంగా జరిగాయి. దీనిలో భాగంగా విద్యార్థిని విద్యార్థులు చాలా రకాల సైన్స్ ఎగ్జిబిట్స్ తయారు చేసుకొచ్చారు. అవన్నీ వారి ఉత్సాహాన్ని ప్రతిభను తెలియజేసేవిగా ఉన్నాయి. వాటిని చూస్తే పిల్లలకు సైన్స్ పట్ల ఎంత జిజ్ఞాస ఉందో తెలిసిపోతుంది. వారిలోని సృజనాత్మకతను అద్దం పట్టినట్లుగా ఉన్నాయి. ఎగ్జిబిట్స్ అన్ని విద్యార్థిని విద్యార్థులందరూ మారుతున్న కాలానికి అనుగుణంగా విజ్ఞానాన్ని పెంచుకొని సివి రామన్‌ను ఆదర్శంగా తీసుకొని జ్ఞానవంతులు కావాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు చల్లా నాగార్జున రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ చల్ల పారిజాతం, పాఠశాల సైన్స్ ఉపాధ్యాయులు బి.రంజిత్, ఎండి యాకూబ్ పాషా, ఎం.మల్లేశం, మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## బిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో ఓటు హక్కుపై అవగాహన సదస్సు

**నర్సంపేట, ఫిబ్రవరి 28, (ప్రభాతవార్త)**




స్వీప్ ప్రొగ్రాంలో భాగంగా బుధవారం బిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో ఓటు హక్కు పై అవగాహన సదస్సు మరియు ర్యాలీ చేయడం జరిగింది. నర్సంపేట మండల్ నోడల్ ఆఫీసర్ కొర్ర సారయ్య, వరంగల్ జిల్లా స్వీప్ నోడల్ ఆఫీసర్ భాగ్యలక్ష్మీ, కళాకారుల బృందం, బిట్స్ కళాశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## పట్టణ కాంగ్రెస్ కార్యదర్శిగా నాడెం నాగేశ్వర్

**నర్సంపేట, ఫిబ్రవరి 28, (ప్రభాతవార్త)**



నర్సంపేట పట్టణంలోని 8వ వార్డుకు చెందిన నాడెం నాగేశ్వర్‌ను నర్సంపేట పట్టణ కాంగ్రెస్ కార్యదర్శిగా నియమిస్తూ నియామక పత్రాన్ని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అందించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని రాజేందర్, ఓబీసీ జిల్లా అధ్యక్షులు ఒర్సు తిరుపతి, నర్సంపేట మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్, పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వేముల సారంగం గౌడ్, పట్టణ కాంగ్రెస్ కార్యదర్శి మోటం రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సైనిక్ స్కూల్ 6వ తరగతి,ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశ గడువు పొడిగించాలి

**నర్సంపేట, ఫిబ్రవరి 28, (ప్రభాతవార్త)**



రుక్మాపూర్ సానిక్ స్కూల్లో ఆరో తరగతి, ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశ గడువు పొడిగించాలని ఎబీఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సాంఘీక సంక్షేమ గురుకుల అదనపు కార్యదర్శి హనుమంత్‌నాయక్‌కు ట్విట్టర్ ద్వారా వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా షెడ్యూల్ కులాలతో పాటు ఇతర ఎస్టీ, బీసీ విద్యార్థుల కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని చొప్పదండి నియోకవర్గంలోని రుక్మాపూర్ గ్రామంలో సైనిక్ స్కూల్ ఏర్పాటు చేసిన కొద్ది సమయంలోనే ఉక్మాపూర్ సైనిక్ స్కూల్ విద్యార్థులు ఎన్డీఏ, నేవీ జె మెయిన్స్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. అట్టి స్కూలులో ఆరో తరగతి, ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశానికి నేడు చివరి రోజు కావడంతో రాష్ట్రంలో ఉన్న విద్యార్థులు మీ సేవా కేంద్రాలకు దరఖాస్తు చేసుకోవడానికి వెళుతున్న తరుణంలో సర్వర్‌డౌన్ ఉండడం వలన విద్యార్థులు అడీషన్ కోల్పోయే ప్రమాదం ఉంది. కాబట్టి ఇట్టి విషయంపై తెలంగాణ రాష్ట్ర గురుకుల కార్యదర్శి, అదనపు కార్యదర్శి, సైనిక స్కూల్ కోఆర్డినేటర్ వర్మ స్పందించి విద్యార్థులకు డేటు పొడిగించి మరో అవకాశం కల్పించాలని ఎబీఎస్ఎఫ్ రాష్ట్ర కమిటీ తరుపున విన్నవించారు.

## సంకల్పయాత్రను విజయవంతం చేయాలి

**నల్లబెల్లి, ఫిబ్రవరి 28, (ప్రభాతవార్త)**



భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో చేపట్టే విజయసంకల్పయాత్రను మండల ప్రజలు విజయవంతం చేసి మూడోసారి మోడిని ప్రధాని చేయుటకు సహకరించాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రత్నం సతీష్‌పేర్కొన్నారు. నేడు నల్లబెల్లి మండలంలో జరిగే బిజెపి ప్రజాసంకల్ప యాత్రలో భాగంగా బుధవారం మండలంలోని రూటును పార్టీ మండల అధ్యక్షుడు రేవూరి నరసింహారెడ్డి అధ్యక్షతన పరిశీలించారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ నేడు ప్రపంచ అగ్రదేశాలకు సరిసమానంగా భారత కీర్తి ప్రతిష్టలను చాటిన దేశ ప్రధాని నరేంద్రమోడి మరో మారు దేశ ప్రధాని కావాలని ప్రజలు కోరుకుంటున్నారని ఆయన గుర్తు చేశారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులు అఖండ మెజార్టీతో గెలిపించి, మన దేశ సంస్కృతి, సాంప్రదాయాలు అభివృద్ధిని కాపాడుకోవాలని ఆయన కోరారు. మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలిలో సంకల్ప యాత్రకు సంబంధించిన సభ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సభను విజయవంతం చేయాలని మండల ప్రజలను కోరారు. బిజెపి జిల్లా సీనియర్ నాయకుడు తడక అశోక్‌గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు కనుకుంట్ల రంజిత్, వాజిజ, సెల్ సభ్యుడు రామకృష్ణ రావు, స్థానిక నాయకులు బుద్దిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, తడక వినయ్‌గౌడ్, పెరుమాండ్ల కోటి వేముల రాజు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ మైనారిటీ సెల్ అధ్యక్షుడిగా మహమ్మద్ బాబా

**నర్సంపేట, ఫిబ్రవరి 28, (ప్రభాతవార్త)**



నర్సంపేట పట్టణంలోని 14వ వార్డుకు చెందిన మహమ్మద్ బాబా(డిష్ బాబా)ను నర్సంపేట నియోజకవర్గ మైనారిటీ సెల్ అధ్యక్షుడిగా నియమిస్తూ నియామక పత్రాన్ని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అందించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని రాజేందర్, ఓబీసీ జిల్లా అధ్యక్షులు ఒర్సు తిరుపతి, నర్సంపేట మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్, పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వేముల సారంగం గౌడ్, పట్టణ కాంగ్రెస్ కార్యదర్శి మోటం రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సిద్దార్థలో ఘనంగా సైన్స్ డే వేడుకలు

**చెన్నారావుపేట, ఫిబ్రవరి 28, (ప్రభాతవార్త)**

మండల కేంద్రంలో సిద్దార్థ గురుకుల హైస్కూల్లో బుధవారం జాతీయ సైన్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం అండెం కరుణాకర్‌రెడ్డి సీవీరామన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పిచారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సైన్స్ పట్ల మరింత అవగాహన పెంచుకోవాలన్నారు. విద్యార్థులు నూతన విషయాలపై కొత్త కొత్త పరిశోధన చేయాలని శాస్త్ర సాంకేతిక రంగాలను వినియోగించుకొని ప్రతి విద్యార్థి ఒక సైంటిస్ట్ కావాలన్నారు. అనంతరం కేక్ కట్ చేశారు. జక్కుల జగదీశ్వర్, మేడి రమేష్‌గౌడ్, దామెర గణేష్, మైనాల రాజు, వల్ల వేణు, కృష్ణమోహన్, వీరాచారి, తదితరులున్నారు.

# ధర్నాను విజయవంతం చేయాలి

**ఏఐటియూసి ప్రధాన**

**కార్యదర్శి రాజ్‌కుమార్**

*భూపాలపల్లి, ఫిబ్రవరి28, ప్రభాతవార్త*




సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 29న చేపట్టిన ధర్నాను విజయవంతం చేయాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ కోరారు. పట్టణంలోని కొమురయ్య భవన్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం కార్మికుల పట్ల వివక్ష చూపుతుందని, ఎంతో మంది అర్హత కలిగిన ఉద్యోగులు ఉన్నప్పటికి ఉద్యోగ నోటిఫికేషన్ జారీ చేయటం దారుణమన్నారు. ఎక్స్‌ర్నటల్ నోటిఫికేషన్ రద్దు చేసి ఇంటర్నల్ నోటిఫికేషన్ వేయాలని డిమాండ్ చేశారు. ఎన్నో ఏండ్లుగా మైనింగ్ సర్దార్‌లు ప్రమోషన్ లేకుండా ఉన్నారని, వారికి వెంటనే ఓవర్‌మెన్‌లుగా పదోన్నతి కల్పించాలని కోరారు. సింగరేణిలో షార్ట్‌ఫైరర్‌ల కొరత ఉందని, కారుణ్య నియాక మాల ద్వారా ఎంపికైన వారిలో అర్హులను గుర్తించి సర్దార్, షాట్‌ఫైరర్‌లుగా ప్రమోట్ చేయాలని సూచించారు. ఒక సంవత్సరం 60 మస్టర్లు ఆప్సెంట్ ఉంటే వారికి క్యాడర్ స్కీం వర్తించడం లేదన్నారు. అలాంటి షరతులను తొలగించాలని డిమాండ్ చేశారు. గురువారం కొత్తగూడెం హెడ్ ఆఫీస్ ఎదుట చేపట్టిన ధర్నా కార్యక్రమంలో పాల్గొనే ఉద్యోగులపై ఎలాంటి క్రమశిక్షణ చర్యలు తీసుకోరాదని కోరారు. ఈ సమావేశంలో నాయకులు బ్రాంచీ కార్యదర్శి మోటపలుకుల రమేష్, నాయకులు సుధాకర్‌రెడ్డి, మురళి తదితరులు పాల్గొన్నారు.




## పదవ తరగతి విద్యార్థులకు సదూపాయాలు కల్పించాలి

*భూపాలపల్లి, ఫిబ్రవరి28, ప్రభాతవార్త*




మార్చి నెలలో జరుగుతున్న పదవ తరగతి విద్యార్థులకు పరిక్ష సమయంలో సదూపాయలు కల్పించాలని డిటిఎఫ్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అద్యక్షులు రమణారెడ్డి కోరారు. బుధవారం పట్టణంలోని సంఘమిత్ర కాలేజిలో జరిగిన సమావేశంలో రమణారెడ్డి మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేయాలని కోరారు. ఎండల తీవ్రతను గుర్తించి త్రాగునీటి సదూపాయంతో పాటు ఇతర సౌకర్యాలు కల్పించాలన్నారు. దూర ప్రాంతాలను వచ్చే విద్యార్థులకు రవాణా సౌకర్యం కల్పించాలని సూచించారు. నాయకులు తిరుపతి, శ్రీనివాసరెడ్డి, తిరుపతిరెడ్డి, వీరేశం, వీరన్న తదితరులు పాల్గోన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో స్వయంపరిపాలన దినోత్సవం

*చిల్పూర్, ఫిబ్రవరి28 ప్రభాతవార్త :*



చిల్పూర్ మండలం మల్కాపూర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో బుధవారం స్వయంపరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి పాఠ్యాంశాలను బోధించారు. ప్రధానోపాధ్యాయుడిగా బి.లోకేష్, డీఈవోగా శివరాజ్, ఎంఎన్‌ఓగా అంజి, ఉపాధ్యాయులుగా జేసియ, అంజలి, శ్రావణి, పల్లవి వ్యవహరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో పాఠశాల హెచ్‌ఎం రవిబావు మాట్లాడుతు విద్యార్థులు చదువులతోపాటు ఉపాధ్యాయులుగా మారి బోధించడం అనేది ఒక మధురమైన జ్ఞాపకం అని, దీంతో విద్యార్థులకు ఉపాధ్యాయులపై గౌరవం పెరుగుతుందన్నారు. ఈసందర్భంగా విద్యార్థులలో ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందచేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీదేవి, కళ్యాణి, శోభ, రాణి, రమేష్, సరస్వతి, విద్యార్థులు పాల్గొన్నారు.

## సమాజంలో స్త్రీ,పురుషులు ఇద్దరు సమానమే

**-డిప్యూటి మాస్‌మీడియా ఆఫిసర్ కొప్పు ప్రసాద్**

*మహబూబాబాద్,ఫిబ్రవరి28,ప్రభాతవార్త*

సమాజంలో స్త్రీ, పురుషులిద్దరూ సమానమే అని డిప్యూటి మాస్ మీడియా ఆఫిసర్ కొప్పు ప్రసాద్ అన్నారు. బుధవారం జిల్లా వైద్య,ఆరోగ్యశాఖ అధికారి అంబరీష ఆదేశానుసారం మున్సిపాలిటి పరిధిలోని కంకరబోడ్ అంగన్వాడి సెంటర్‌లో ఏర్పాటుచేసిన అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆధునిక వైద్య పరికరాలు, సౌకర్యాలు, ప్రక్రియలు, పరీక్షలు చౌకగా అందుబాటులో ఉన్నాయని సాంకేతిక విజ్ఞానాన్ని వినియోగించుకోవాలన్నారు. స్వార్వపరమైన సంస్థలు, వ్యక్తులు ఈ సౌకర్యాలను దుర్వినియోగం చేస్తున్నారన్నారు. దీన్ని అరికట్టేందుకు సదుద్దేశంతో భారత ప్రభుత్వం ఒక చట్టాన్ని అమల్లోకి తెచ్చారని అది గర్భస్థ పిండ పరీక్ష ప్రక్రియ (నియంత్రణ, దృపయోగ) నివారణ చట్టం 1994ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ చట్టం పరిధిలో అన్ని అల్ట్రాస్కానింగ్ యంత్రాలు, పరికరాలు లింగ నిర్ధారణ చయగల సామర్థ్యం ఉన్న యంత్రాలను, ప్రదేశాలను తప్పనిసరిగా నమోదు చేయించాలని లేనియెడల చట్టరిత్యా చర్యలు తీసుకోబడునని అంగన్వాడి టీచర్లకు అవగాహన కల్పిచడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటి హెల్త్ ఆఫిసర్ కృష్ణార్జునరావు, హెల్త్ ఎడ్యుకేటర్స్ మహేందర్‌రెడ్డి, కెవి రాజు, రామకృష్ణ, అంగన్వాడి సూపర్‌వైజర్ ఉషారాణి, అంగన్వాడి టీచర్‌లు తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్ఐని సన్మానించిన గౌడ కులస్తులు

*తరిగొప్పుల, ఫిబ్రవరి28 ప్రభాతవార్త :*



మండలానికి నూతన ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన అయ్యాల శ్వేతను కల్లుగీత కార్మికసంఘం సభ్యులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో కేజీకెఎస్ జిల్లా నాయకులు బాల్నె వెంకటమల్లయ్య, తాళ్లపల్లి పోషయ్య, జొన్నగోని శ్రీనివాస్, జాగీరు మల్లయ్య, పరుశరాములు, నరసింహులు, లక్ష్మణ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



## నర్సరీలను సందర్శించిన ఎంపిడివో

*పర్వతగిరి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త*

మూడెతుల తండా, శ్రీనగర్, మల్యా తండా, చింత నెక్కొండ, బట్టుతండా, తూర్పుతండా, గుగులోతు తండా మరియు ఏనుగల్లు గ్రామాల నర్సరీలను బుధవారం ఎంపిడివో సందర్శించారు.అన్ని గ్రామాల్లో 100 మంది కూలీలతో ఉపాధి హామీ పనులు ప్రారంభించాలని,అన్ని నర్సరీలలో షెడ్ నెట్ వేయాలి మరియు వనసేవక్ ఉదయం సాయంత్రం అన్ని బ్యాగులు తడిసే విధంగా నీళ్ల పట్టించాలి, అన్ని బ్యాగులలో సీడ్స్ వేయాలి అని చెప్పడం జరిగింది.ఎంపిడివోతో ఏపివో, ఎంపిటిసిలు, టిఏలు,పంచాయతీ కార్యదర్శులు, ఎఫ్ఏలు పాల్గొన్నారు.

## విద్యార్థులు శాస్త్రీయ దృక్పథం పెంచుకోవాలి

*మహబూబాబాద్,ఫిబ్రవరి28,ప్రభాతవార్త*

విద్యార్థులు శాస్త్రం గురించి అవగాహన పెంచుకొని హేతుబద్ధమైన తర్కంతో ఆలోచించి శాస్త్రీయ దృక్పథం పెంచుకోవాలని మాధవపురం పాఠశాల ప్రధానోపాద్యాయులు సంకా బద్రినారాయణ అన్నారు. బుధవారం పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించగా విద్యార్థులు వివిధ రకాల సైన్స్ పరికరాలను తయారుచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సి.వి రామన్ రామన్ ఎఫెక్ట్‌ను కనుగొని నోబెల్ బహుమతి అందుకొని భారతదేశ ఖ్యాతి ప్రపంచానికి చాటిచెప్పాడన్నారు. అదేవిధంగా విద్యార్థులు మూఢంగా ఆలోచించకుండా శాస్త్రీయ జ్ఞానాన్ని అలవర్చుకొని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు ఎదగాలని అన్నారు. సైన్స్ ఉపాద్యాయులు స్నేహలత, ప్రవీణ ‍కుమార్, ఉపాద్యాయులు సుజాత, సౌభాగ్య, దుర్గయ్య, నాగరాణి, రాజేందర్ విద్యార్థులు పాల్గొన్నారు.

## దంపతులకు ఎమ్మెల్యే దొంతి ఆశీర్వాదం

*చెన్నారావుపేట, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త*



మండలంలోని పాతముగ్ధుంపురం గ్రామంలో నూతన దంపతులను నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆశీర్వదించారు. గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పోలెపల్లి బిక్షపతి–కలమ్మ దంపతుల కుమార్తె వివాహ వేడుకలు బుదవారం జరిగాయి. ఈ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే దొంతి వారిని ఆశీర్వదించారు. వీరి వెంట మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు పార్వతమ్మ, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు భూక్య గోపాల్‌నాయక్, జిల్లా కార్యదర్శి వెంకటరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దెన రమేష్, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి యాకయ్యాగౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండి హరీష్, గ్రామ పార్టీ అధ్యక్షులు ననుమాస వీరస్వామిగౌడ్, బండారి సత్యం, మంచిక సదానందం, మనోహర్ తదితరులు పాల్గొన్నారు. అలాగే దంపతులను టిఆర్ఎస్ మండల పార్టీ కన్వీనర్ కంది కృష్ణారెడ్డి, బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు బషీర్ పోలెపల్లి రమేష్, సుంకరి సన్ని తదితరులు ఆశీర్వదించారు.

## వీరభద్రుని దర్శించుకున్న బండి

*భీమదేవరపల్లి ప్రభాతవార్త:*



తెలంగాణలో ప్రసిద్ధిగాంచిన వీరభద్రుని ఎంపీ బండి సంజయ్ దర్శించుకున్నారు. బుధవారం మండల బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో ప్రజాహిత పాదయాత్రలో భాగంగా మంగళవారం రాత్రి హరత హోటల్‌లో బస చేసిన బండి సంజయ్ బుధవారం ఉదయం తెల్లవారు జామున ప్రత్యేక పూజలు జరిపి అనంతరం ఆలయ ఈవో కిషన్‌రావు సన్మానించారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ ఇంచార్జ్ బొమ్మ శ్రీరామ్, చక్రవర్తి, హనుమకొండ జిల్లా కార్యదర్శి మాచర్ల కుమారస్వామి, మండల బీజేపీ పార్టీ అధ్యక్షులు పృధ్వీరాజ్, తదితర పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

మహబూబాబాద్ రూరల్,ఫిబ్రవరి28,(ప్రభాతవార్త)

జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా జిల్లాలోని పలు పాఠశాలల్లో సైన్స్ దినోత్సవ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా మండలంలోని రెడ్యాల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో సైన్ క్విజ్ పోటీలు, సైన్స్ పటాల రంగోలి, కృత్యమేళా, ఉపన్యాస పోటీలు నిర్వహించారు. విద్యార్థులు వివిధ రకాల సైన్స్ పరికరాలను తయారుచేశారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరెడ్డి, సైన్స్ ఉపాధ్యాయులు సదర్, అంజయ్య, విజయ్‌కుమార్, రమేష్, ఉపాధ్యాయులు హీరాసింగ్, రాంమూర్తి, కాంతారావు, మోహన్, కిషన్, వెంకటలక్ష్మి, శిరీష, అమర్‌సింగ్,



అరుణ్‌కుమార్, రాజు, హన్మంతు, పుల్య, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

-శ్రీచైతన్య పాఠశాలలో.. జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా స్థానిక శ్రీచైతన్య టెక్నో స్కూల్లో ఫ్యామిలి ఫెస్టివల్‌ను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా పిల్లలచే తల్లిదండ్రులకు పాదపూజ చేయించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మధు మాట్లాడుతూ శ్రీచైతన్య యాజమాన్యం ఎల్లప్పుడు విద్యార్థిని విద్యార్థుల సర్వతోముకాభివృద్దికి పాటుపడు తుందన్నారు. దేశ సాంప్రదాయాలు, విలువలను ప్రతిబింబించేలా ఈ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుం దన్నారు. పిల్లల్లో సత్ప్రవర్తన నెలకొల్పేవిధంగా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుం దన్నారు. పాఠశాల చైర్మన్ మల్లంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, డీజీఎం చేతన్, జోనల్ కోఆర్డినేటర్ కృష్ణారావు, డీన్ లక్ష్మీనారాయణ, ఎస్.వి.ఆర్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్, టిఆర్ఎస్ దొందూ దొందే

### -బిజెపి రాష్ట్ర జనరల్ సెక్రటరీ గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి

మరిపెడ,ఫిబ్రవరి28,(ప్రభాతవార్త)




తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీ, టిఆర్ఎస్ పార్టీ కలిసిపోయి ప్రజలకు అనేక నష్టాలు చేశారని బిజెపి జనరల్ రాష్ట్ర సెక్రటరీ గుజ్జుల దేవేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలకేంద్రంలో బిజెపి విజయ సంకల్పయాత్రను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్, టిఆర్ఎస్ నాయకులు తమ మాయమాటలతో ప్రజలకు అన్యాయం చేశారన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి పార్టీ నాయకులకు పట్టం కట్టి మూడవసారి నరేంద్రమోడిని ప్రధానిగా చూడాలని హితవుపలికారు. ప్రతి కార్యకర్త ఒక యుద్ద సైనికుల్లా పనిచేసి బిజెపి అభ్యర్థులను అధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. నరేంద్రమోడి ప్రవేశపెడుతున్న ప్రజా సంక్షేమ పథకాలకు ప్రజలు ఆకర్షితులై బిజెపి పార్టీ తీర్థం పుచ్చుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి విజయరామారావు, మాజీ ఎమ్మెల్యే మారుతినేని ధర్మారావు, ఎలమంచలి వెంకటేశ్వర్లు, చాడ శ్రీనివాస్‌రెడ్డి, వెంకటనారాయణ, బీరప్ప, రాజవర్ధన్‌రెడ్డి, యాప సీతయ్య, కొమరయ్య, రాంబాబు, వెంకన్న, భూక్య సంగీత, లక్ష్మణ్‌నాయక్, కాంతమ్మ, చారి, గోపికృష్ణ, బుల్లెట్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సూదనపల్లిలో ఘనంగా సైన్స్ దినోత్సవం

కురవి,ఫిబ్రవరి28,(ప్రభాతవార్త)

మండలంలోని సుదనపల్లి ఎంపి యుపిఎస్ పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు ధరావత్ వెంకన్న అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులకు సైన్స్‌లో క్విజ్‌పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సర్ సి.వి రామన్ రామన్ ఎఫెక్ట్‌ను కనిపెట్టి నోబెల్ ప్రైజ్‌ను సాధించి భారతదేశం గర్వించదగ్గ గొప్ప విజ్ఞాన శాస్త్రవేత్త అయి భారతరత్న పురస్కారాన్ని పొందిన ఏకైక విజ్ఞానశాస్త్రవేత్త అని సంబోదించారు. ఈ కార్యక్రమంలో చిన్నం ప్రదీప్‌కుమార్, తాతారావు, అంజద్‌పాషా, విజయ్, సంధ్యారాణి, సురేష్, అస్మత్‌పాషా, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## ఎస్సీ బాలికల వసతి గృహానికి సొంత భవనం ఏర్పాటు చేయాలి

కురవి,ఫిబ్రవరి28,(ప్రభాతవార్త)



మండల కేంద్రంలో ఉన్న ఎస్సి బాలికల వసతి గృహానికి సొంత భవనం ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు గంధసిరి జ్యోతిబసు కోరారు. మంగళవారం రాత్రి మండలకేంద్రానికి వచ్చిన ఎమ్మెల్యే రామచంద ర్‌నాయక్‌కు సంబందిత వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం అద్దె భవనంలో ఉంటున్నారని భవనం శిధిలావస్తకు చేరి పై పెచ్చులు ఊడిపడుతు న్నాయన్నారు. కనీస సౌకర్యాలు లేకపోవడంతో విద్యార్థినిలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. వసతి గృహానికి ప్రహరిగోడ కూడా లేదని కనీస భద్రత కరువైందన్నారు. వెంటనే నూతన ఎస్సి బాలికల వసతి గృహాన్ని నిర్మించి ఇవ్వాలన్నారు. సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు కొలిపాక రవీందర్, నిమ్మశెట్టి మురళి, నాయకులు శరత్, నవీన్, మనోజ్, వరుణ్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచాన్ని నడిపించేంది సైన్స్

నల్లబెల్లి, ఫిబ్రవరి 28, (ప్రభాతవార్త)



నేటి సమాజంలో అన్ని ప్రయోగాలతో ప్రపంచాన్ని నడిపించేది సైన్ అని కారుణ్య జ్యోతి ఇంగ్లీష్‌మీడియం హైస్కూల్ ప్రిన్సిపాల్ ఉషారాణి పేర్కొన్నారు. మంగళవారం నేషనల్ సైన్స్ డే సందర్భంగా పాఠశాలలో సైన్స్ సంబరాల కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం విద్యార్థులు క్విజ్ పోటీలలో పాల్గొని తమ ప్రతిభను కనబరిచారు. ఈ కార్యక్రమంలో రాణించిన విద్యార్థులకు పాఠశాల యాజమాన్యం బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఉషారాణి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి విద్యార్థి దశ నుండే సైన్స్‌పై అవగాహన పెంచుకొని శాస్త్ర సాంకేతిక రంగాలలో ముందుండాలని ఆమె సూచించారు. సైన్స్ అంటే సమాధానం సైన్స్ అంటే రుజువు అనే విషయాలను ప్రతి విద్యార్థి గుర్తుపెట్టుకోవాలని ఆమె పేర్కొన్నారు. విద్యార్థులు 85కు పైగా వైజ్ఞానిక ప్రదర్శనలు ఎగ్జిబిట్లు చేయడంతో ఈ కార్యక్రమం పలువురిని ఆకర్షించింది. ఇందులో కరస్పాండెంట్ మరియాదాస్, ప్రిన్సిపాల్ కుమారస్వామి, సైన్స్ ఉపాధ్యాయులు లక్ష్మణ్, సౌమ్య, సాంబమూర్తి, మిగతా ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

## కురవి పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం

కురవి,ఫిబ్రవరి28,(ప్రభాతవార్త)



మండలకేంద్రంలోని ఉన్నత పాఠశాలలో బుధవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు వివిధ రకాల సైన్స్ ప్రయోగాలు తయారుచేసి ప్రదర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు సైన్స్ చిత్రాలు, సైన్స్ క్విజ్‌పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం.డి వాహిద్, జిల్లా సైన్స్ అధికారి అప్పారావు, సైన్స్ టీచర్లు విజయ్‌రాజ్, ముత్యాల శ్రీధర్, దైద వెంకటేశ్వర్లు, విజయలక్ష్మి, వెంకన్న, లక్ష్మయ్య, నర్సింహచారి, రవీందర్, మల్లిఖార్జున్, ప్రభాకర్, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## మండల ప్రజాపరిషత్ ఉపాధ్యక్షుడిగా కర్పూరపు శ్రీనివాస్

నెక్కొండ, ఫిబ్రవరి 28, (ప్రభాతవార్త)



నెక్కొండ మండల ప్రజా పరిషత్ ఉపాధ్యక్షుడుగా మండలంలోని అలంకానిపేట ఎంపిటిసి కర్పూరపు శ్రీనివాస్ విజయం సాధించారు. రాష్ట్ర ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు ఎన్నికల అధికారి డా.బి.నర్సింహారెడ్డి బుధవారం ఎన్నికలను నిర్వహించారు. మండలంలో 16 ఎంపిటిసి స్థానాలు ఉండగా ఒకరు మృతిచెందడంతో 15మంది ఎంపిటిసిలు ఎన్నికలకు హాజరయ్యారు. ఉపాధ్యక్ష పదవికి పోటీ చేయుటకు అలంకానిపేట ఎంపిటిసి కర్పూరపు శ్రీనివాస్(బిఆర్ఎస్), పత్తిపాక ఎంపిటిసి బండారుపల్లి వినయ్‌కుమార్(కాంగ్రెస్) నామినేషన్ దాఖలు చేశారు. ప్రత్యేక పద్దతిలో (చేతులు ఎత్తడం) జరిగిన ఈ ఎన్నికల్లో శ్రీనివాస్‌కు 8 ఓట్లు రాగా, వినయ్‌కుమార్‌కి 7 ఓట్లు వచ్చాయి. దీంతో శ్రీనివాస్ ఒక్క ఓటు తేడాతో విజయం సాధించారు. శ్రీనివాస్ ఉపాధ్యక్షుడిగా ఎన్నికైనట్లు ప్రకటించారు. ఈ ఎన్నికల్లో ఎంపిపి జాటోతు రమేష్, ఎంపిడివో ఎలూరి శ్రీనివాసరెడ్డి, ఎంపిడివో కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## దుగ్గొండి హైస్కూల్‌లో స్వయం పరిపాలన దినోత్సవం

దుగ్గొండి, ఫిబ్రవరి 28, (ప్రభాతవార్త)



మండల కేంద్రం ప్రభుత్వ హైస్కూల్‌లో విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు ఎలుగొండ రామస్వామి మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయ వృత్తి చాలా గొప్పదన్నారు. తోటి విద్యార్థులకు పాఠాలు బోధించి పలువురిని అబ్బూర పరిచారు. తరగతి గదిలోకి వెళ్లి పాఠాలు బోధించడం సులభతరం కాదన్నారు. ప్రధానోపాధ్యాయురాలుగా తాళ్ల రుచిత, జిల్లా విద్యాశాఖాధికారి బత్తుల నవ్య, ఉపాధ్యాయులుగా రూప్సీ, హారిణి, అక్షయ, శ్రావణి, ధరణి, శ్రీజ, హారిక, అంజలి, రక్షిత, జెస్సిక, రాహుల్, సర్చిత, పవన్‌కుమార్, నవదీప్, దిలీప్, వెంకటేష్ వ్యవహరించారు. ఉపాధ్యాయులు ఎస్‌కే అహ్మద్, సంధ్యారాణి, సుశీల, మహేష్, జనార్ధన్, వీరభద్రయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ విజ్ఞాన దినోత్సవం

తుర్కపల్లి (ప్రభాతవార్త):

తుర్కపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం సి.వి.రామన్ ఎఫెక్ట్ కనుకున్న సందర్భంగా జాతీయ విజ్ఞాన దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చాలా ఉత్సాహంగా పాల్గొని మానవజాతి మనుగడ కోసం నిస్వార్థంగా సేవలు అందించిన శాస్త్రవేత్తలు యొక్క గొప్పతనాన్ని గూర్చి వివరించారు. పూలతో రీసైకిలింగ్ ఉత్పత్తులను, చిరుధాన్యాలు ఉపయోగించుకోవడం వలన ఆరోగ్యం బాగుంటుందని, చిరుధాన్యాలు పండించడంలో క్రిమి సంహారక మందులు వాడన్నట్లయితే పర్యావరణ పరిరక్షణ జరుగుతుందని, ప్లాస్టిక్‌తో తయారు చేయబడిన వస్తువులను వాడకుండా ఉండడం ఉత్తమం అని తెలియజేశారు. ఈ సందర్భంగా జిహెచ్ఎం శ్రీనివాస్ మాట్లాడుతూ.. విజ్ఞాన శాస్త్రం అనేది మనిషి అంధకారం నుండి వెల్తుర్లోకి నడిపించే సాధనమని అన్నారు. సైన్స్ అనగా సృజనాత్మకతను వెలికి తీసే సాధనమని అన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత....

టేకుమట్ల, ఫిబ్రవరి 28, (ప్రభాతవార్త

టేకుమట్ల మండలంలోని రామకృష్ణాపూర్ (వి) గ్రామంలో బుధవారం అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టుకున్నట్లు ఎస్సై గట్ల సుధాకర్ తెలిపారు. పోలీసులకు తెలిసిన సమాచార మేరకు వెళ్లి సోదాలు నిర్వహించగా చింతల అర్జున అనే వ్యక్తి బియ్యమును అక్రముగా రవాణా చేస్తుపట్టు పట్టారు. అతని విచారించగా అతని వద్ద మూడు క్వింటాళ్ల రేషన్ బియ్యం లభ్యమయ్యాయి. బియ్యాన్ని టాటా ఏసిటిఎస్07యు3545లో తరలిస్తుండగా పట్టుబడ్డట్లు ఎస్సై సుధాకర్ తెలిపారు. పట్టుబడిన వ్యక్తి పెద్దపెల్లి జిల్లా మార్కండేయ కాలనీకి చెందిన వాడని అతనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై గట్ల సుధాకర్ తెలిపారు. ఈ తనిఖీలు లో హెడ్ కానిస్టేబుల్ చంద్రశేఖర్ కానిస్టేబుల్ మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న టిప్పర్, లారీల పట్టివేత

### -ముగ్గురిపై కేసు నమోదు..

చిట్యాల, ఫిబ్రవరి 28, (ప్రభాతవార్త

మండలంలోని కాల్వపల్లి గ్రామ శివారు మానేరు వాగు నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న టిప్పర్, లారీలను మంగళవారం రాత్రి పట్టుకున్నట్లు ఎస్సై శ్రావన్ తెలిపారు. చైన్‌పాక గ్రామానికి చెందిన టిప్పర్ డ్రైవర్ చిన్నవేణి మల్లేష్, ఓనర్ సూర తిరుపతి, టేకుమట్ల మండలకేంద్రానికి చెందిన దుద్దేటి రమేష్‌లు అక్రమంగా ఇసుక తరలిస్తున్నారని సమాచారం మేరకే దాడులు జరిపి కైలాపూర్ స్టేజ్ వద్ద పట్టుకొని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై చెప్పారు.

## ఇంటర్ పరీక్షలు మొదటి రోజు ప్రశాంతం

కొండమల్లేపల్లి, ఫిబ్రవరి 28 (ప్రభాతవార్త):

కొండమల్లేపల్లి మండల కేంద్రంలో గల ప్రభుత్వ ఎస్సీ గురుకుల పాఠశాల, శ్రీక్రాంతి జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి పరీక్షలలో భాగంగా బుధవారం నాడు ఇంటర్ మొదటి సంవత్సరం మొదటి రోజు పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. ప్రభుత్వ ఎస్సీ గురుకుల పాఠశాలలో 266 విద్యార్థులలో 26మంది విద్యార్థులు వివిధ కారణాలతో పరీక్షలకు గైర్హాజరు అయినట్లు పరీక్ష కేంద్ర చీఫ్ సూపరింటెండెంట్ ఎం.రమణమ్మ తెలిపారు. శ్రీక్రాంతి జూనియర్ కళాశాలలో 193మంది విద్యార్థులకు గాను ఒక విద్యార్థి పరీక్షలకు గైర్హాజరు అయినట్లు చీఫ్ సూపరింటెండెంట్ వాసురాం తెలిపారు. వారితో పాటు ఎస్సీ గురుకుల పాఠశాలలో డిపార్ట్‌మెంట్ ఆఫీసర్ సాయిల్, శ్రీక్రాంతి జూనియర్ కళాశాల డిపార్ట్‌మెంట్ ఆఫీసర్ రాజు, సిట్టింగ్ స్క్వాడ్ శంకర్, దుండిగల్ల అశోక్, ఎర్రమాద గోవర్ధన్‌రెడ్డి, చీఫ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్‌ల పర్యవేక్షణలో ఇంటర్ ప్రథమ సంవత్సర పరీక్షలు జరిగాయని, మండల కేంద్రంలో జరుగుతున్న ఇంటర్ ప్రథమ సంవత్సర పరీక్షల కేంద్రాలలో ఎస్ఐ రామ్మూర్తి ఆధ్వర్యంలో పరీక్ష కేంద్రాల వద్ద 144సెక్షన్‌తో పాటు పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు.

## మార్చి 27న సంఘం మహాసభ

మోత్కూర్ (ప్రభాతవార్త):



రైతు సేవ సహకార సంఘం లిమిటెడ్ మోత్కూర్ 21వ కార్యవర్గ సమావేశం బుధవారం సంఘ అధ్యక్షులు కంచర్ల అశోక్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ.. సంఘం మహజన సభ మార్చి 27వ తేదీన జరుపుటకు నిర్ణయించినట్లు తెలిపారు. సంఘ గోదాం నిర్మాణ పనులను త్వరలో పూర్తి చేస్తామని తెలిపారు. సంఘంలో సభ్యత్వం పొందుటకు సంఘంకు రూ.1000 రుసుము చెల్లించి సభ్యత్వం పొందగలరని తీర్మానించారు. ఈ సమావేశంలో సంఘ ఉపాధ్యక్షులు పేలపూడి వెంకటేశ్వర్లు, డైరెక్టర్లు పురుగుల మల్లయ్య, గుర్రం లక్ష్మి నరసింహ రెడ్డి, కారుపోతుల ముత్తయ్య, సామ పద్మారెడ్డి, దేవసరి రాములు, బొండ పద్మ, బుష్పాక సుజాత, తాళ్లపల్లి స్వామి, సంఘ కార్యదర్శి కొనతం వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలాభివృద్దే ప్రభుత్వ ధ్యేయం

పెద్దవూర, ఫిబ్రవరి 28 (ప్రభాతవార్త):

పెద్దవూర మండలం చలకుర్తి గ్రామంలో బుధవారం స్థానిక ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. అలాగే గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కలకొండ శివ గత సంవత్సరంలో ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో అతడికి కాంగ్రెస్ పార్టీ సభ్యత్వం ఉండటంతో మంజూరైన రూ.2లక్షల బీమా చెక్కును మృతుడి తండ్రి కలకొండ రామచంద్రుకు గ్రామంలో అందజేశారు

## ఫణిగిరి గట్టు స్వామివారి హుండీ లెక్కింపు

### - రూ.1,18,838 జాతర ఆదాయం

హుజూర్‌నగర్‌రూరల్ ఫిబ్రవరి 28 (ప్రభాతవార్త



హుజూర్‌నగర్ పట్టణపరిధిలోని ఫణిగిరి గట్టుపై వేంచేసియున్న శ్రీసీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా గట్టు వద్ద ఏర్పాటు చేసిన హుండీల లెక్కింపు బుధవారం నిర్వహించారు. ఈ బ్రహ్మోత్సవాల సందర్భంగా గట్టు వద్ద కొబ్బరికాయలు అమ్ముకునే హక్కుగల రూ.30వేలు, తైబజార్ ద్వారా రూ.20 వేలు, భక్తుల హుండీ ద్వారా రూ.68,838లు ఆదాయం వచ్చింది. ఈ బ్రహ్మోత్సవాల సందర్భంగా మొత్తంగా రూ.1,18,838 ఆదాయం దేవస్థానానికి సమకూరినట్లు ఆలయ ఈవో గుజ్జుల కొండారెడ్డి తెలిపారు. హుండీ సూపర్‌వైజర్ అధికారి కె.వి.చలపతిరావు పర్యవేక్షణలో హుండీ లెక్కింపు తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్చకులు నర్సింహాచార్యులు, స్థానాచార్యులు, దామోదరాచార్యులు, భక్తులు శ్రీనివాస్, గుండా రమేష్, సీత, కృష్ణ, రామకృష్ణ కంబాల శ్రీనివాస్, భద్రయ్యాచారి, వెంకటరామయ్య తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధే ధ్యేయం

హుజూర్‌నగర్‌రూరల్ ఫిబ్రవరి 28 (ప్రభాతవార్త



హుజూర్‌నగర్ మండలంలోని అన్ని గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తామని ఎంపిపి గూడెపు శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండలపరిధిలోని గోపాలపురంగ్రామంలో ఎంపిపి నిధుల నుండి వేసిన బోరు, మోటార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిపి గూడెపు శ్రీనివాస్ మాట్లాడుతూ రానున్న వేసవికాలం దృష్ట్యా నీటి ఎద్దడి నివారణకు మంచినీటి బోర్లను వేయనున్నట్లు తెలిపారు. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతో మండలంలోని అన్ని గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తాన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో లావణ్య, స్పెషల్ ఆఫీసర్ కమలాకర్, మాజీ సర్పంచ్ శాసనాల నాగసైదయ్య, దస్తగిరి, వెంకటేశ్వరరావు, ఆది నారాయణరెడ్డి, జైపాల్, రాంబాబురెడ్డి, భిక్షం, సోమయ్య, శ్రీను, కాంతయ్య, రాంబాబు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఉరివేసుకుని వ్యక్తి ఆత్మహత్య

తరిగొప్పుల, ఫిబ్రవరి28 (ప్రభాతవార్త :

అనారోగ్యంతో బాధపడుతు ఒక వ్యక్తి ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన తరిగొప్పుల మండలంలో చోటుచేసుకుంది. ఎస్ఐ శ్వేత తెలిపిన వివరాల మేరకు.. మండలంలోని అంకుశాపురం గ్రామానికి చెందిన దినసరి కూలి దేవరాజు ఎల్లయ్య(53) గత కొద్దిరోజులనుంచి అనారోగ్యంతో బాధపడుతూ ఎవరూ లేనిసమయంలో బుధవారం ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమార్తెలు, ఇద్దరు కుమారులు ఉన్నారని, కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## గుడుంబా పట్టివేత.. కేసునమోదు

తరిగొప్పుల, ఫిబ్రవరి28 (ప్రభాతవార్త :

నిషేధిత గుడుంబా తయారుచేసినా విక్రయించినా చట్టప్రకారం చర్యలు తప్పవని ఎస్ఐ అయ్యల శ్వేత హెచ్చరించారు. మండల పరిధిలోని బొత్తలపర్రె గ్రామానికి చెందిన భూక్య రంగమ్మ అక్రమంగా గుడుంబా తయారు చేస్తుందనే పక్కా సమాచారంతో బుధవారం దాడులు నిర్వహించగా ఆమెవద్ద నాలుగులీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## విద్యార్థులు చదువులో రాణించినప్పుడే ఉన్నత శిఖరానికి చేరుతారు

తుంగతుర్తి, ఫిబ్రవరి 28 (ప్రభాతవార్త):

విద్యార్థులు పాఠశాలలో కష్టపడి చదివి మంచి మార్కులు సాధించినప్పుడే తల్లిదండ్రులు ఆనందంతో పాటు అభివృద్ధి సాధ్యపడుతుందని స్వపరిపాలన ఎమ్మెల్యే బోయిని వైష్ణవి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ బాలుర పాఠశాలలో ఒక్కరోజు స్వపరిపాలన వేడుకలు రంగురంగుల దుస్తుల వేషధారణతో చూపరులను ఆకట్టుకుంటూ వివిధ హోదాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఒకరోజు సుపరిపాలన దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యేగా సన్నివేశంలో భాగంగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశానని చాలా సంతోషంగా ఉందని అన్నారు. ప్రతి తల్లిదండ్రులు ఆశ తమ బిడ్డలు మంచి మార్కులు సాధించి ఉద్యోగ అవకాశాలు పొందాలని కోరుతున్నట్లు అన్నారు. మనమంతా కష్టపడి చదివి పదవ తరగతిలో మంచి మార్కులు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు యాకయ్య, హరికృష్ణ, భాస్కర్, కృష్ణవేణి, ఉద్యమ నాయకులు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఒరుగంటి సత్యనారాయణ, కటకం వెంకటేశ్వర్లు, బోయిన లింగయ్య విద్యార్థుల బృందం తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వీఆర్ఓకు గాయాలు

మోత్కూర్ (ప్రభాతవార్త):



మోత్కూరు మండలం అనాధపురం గ్రామం ఎస్సీ కాలనీ వద్ద టాటా ఏసీ ఢీ కొనడంతో ద్విచక్ర వాహనం మీద ప్రయాణిస్తున్న పొడిచేడు వీఆర్ఏ పోతారబోయిన నరసయ్య కుడి కాలుకు తీవ్ర గాయాలయ్యాయి. బుధవారం సాయంత్రం మోత్కూర్ రెవెన్యూ కార్యాలయంలో పని ముగించుకుని మోత్కూర్ నుండి పొడిచేడు స్వగ్రామానికి వెళ్తుండగా ఎస్సీ కాలనీ వద్ద ప్రమాదం జరిగింది. చికిత్స నిమిత్తం నల్గొండ ఆసుపత్రికి తరలించినట్లు మోత్కూర్ ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి తెలిపారు.

# చింతలగట్టులో ఘనంగా తిరుగువారం పండుగ



వనదేవతలకు బోనాలు సమర్పించిన పూజారులు



గద్దెల వద్ద పెట్టిన హుండీల లెక్కింపు

**గూడూరు, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:** మండలంలోని వట్టెవాగు చింతలగట్టు సమ్మక్క, సారాలమ్మ జాతర ప్రాంగణంలో బుధవారం తిరుగువారం పండుగ ఘనంగా నిర్వహించారు. ఈనెల 21 నుండి నాలుగు రోజుల పాటు నిర్వహించిన మహాజాతర సందర్భంగా మట్టెవాడ, జగన్నాయకులగూడెం, కోముంభీంనగర్, గోపాలపురం, గౌరివెళ్ల ప్రాంతాల నుండి సారాలమ్మ, సమ్మక్క, పగిడిద్దరాజు, గోవిందరాజులు, నాగులమ్మ, జంపన్న దేవతలను గద్దెలకు తరలించి వేడుకలు నిర్వహించిన విషయం తెలిసిందే. కాగా తిరుగువారం పండుగ సందర్భంగా ఆయా గ్రామాల నుండి సంబంధిత వంశీయులు, పూజారులు బుధవారం జాతర ప్రాంగణానికి చేరుకొని భక్తి ప్రపత్తుల మధ్య వనదేవతలకు బోనాలు సమర్పించారు. అంతకు ముందు గద్దెల వద్ద శుద్ధి చేసి అలంకరించారు. ప్రధాన పూజారి దారం సిద్ధు ఆధ్వర్యంలో గద్దెల వద్ద పూజలు నిర్వహించారు. అదే విధంగా జాతర సందర్భంగా గద్దెల వద్ద ఏర్పాటు చేసిన 12 హుండీలలో భక్తులు వేసిన కానుకలను తిరుగువారం పండుగ సందర్భంగా లెక్కించారు. జాతర కమిటీ ప్రతినిధులు, పూజారుల కమిటీ ప్రతినిధుల సమక్షంలో గుడి ప్రాంతంలో ఈ హుండీల లెక్కింపు ప్రక్రియ కొనసాగించారు. తిరుగువారం పండుగ సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు కూడా గద్దెల వద్ద దేవతలను దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. బుధవారం నాటి వేడుకల్లో జాతర కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు పెనక నాగయ్య, ఈసం సహదేవులుతో పాటు పలువురు సభ్యులు పాల్గొన్నారు.

## గూడూరు పాఠశాలల్లో సైన్స్ దినోత్సవం



**గూడూరు, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:** గూడూరు మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాల, అరవింద విద్యాలయాల్లో బుధవారం సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా అరవింద విద్యాలయంలో నిర్వహించిన సైన్స్ ఎగ్జిబిషన్‌లో 50 మంది విద్యార్థులు తమ ఎగ్జిబిట్స్‌ను ప్రదర్శించారు. ఇందులో సీనియర్స్ విభాగంలో నల్లతీగల వేదశ్రీ, చెల్పూరి విష్ణుప్రియ ప్రథమ, ద్వితీయ బహుమతులు గెలుచుకోగా జూనియర్స్ విభాగంలో కన్న శ్రీహిత, నేరడి అశ్వజిత్‌లు ప్రథమ, ద్వితీయ బహుమతులు గెలుచుకున్నట్లు కరస్పాండెంట్ పింగిలి శ్రీనివాస్ తెలిపారు. అదే విధంగా రాష్ట్రస్థాయి ఇన్‌స్పైర్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రధానం చేసినట్లు తెలిపారు. ఇదిలా ఉండగా గూడూరు బాలుర హైస్కూల్‌లో సైన్స్‌డే సందర్భంగా విద్యార్థులకు చిత్రలేఖనం, క్విజ్ పోటీలతో పాటు సైన్స్ మేళా నిర్వహించినట్లు హెచ్‌ఎం బీర భిక్షపతి తెలిపారు. ఉత్తమ ఎగ్జిబిట్స్‌ను రూపొందించిన విద్యార్థులను అభినందించి బహుమతులు అందజేసినట్లు తెలిపారు. అదేవిధంగా మండలంలోని మట్టెవాడ ఎహెచ్‌ఎస్‌లో కూడా బుధవారం సైన్స్ దినోత్సవం నిర్వహించినట్లు హెచ్‌ఎం బి వీరులాల్, వార్డెన్ దారం శ్రీను తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సైన్స్ అంశాలపై డ్రాయింగ్, క్విజ్ పోటీలు ఏర్పాటు చేసి విజేతలకు బహుమతులు అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ వేడుకల్లో ఆయా పాఠశాలల్లో ఉపాధ్యాయ బృందం సివిరామన్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.




## పగిడిద్దరాజు గుడి నిర్మాణానికి భూమిపూజ



**గూడూరు, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:** మండలంలోని జగన్నాయకులగూడెం శివారులో నిర్మించతలపెట్టిన పగిడిద్దరాజు గుడి నిర్మాణానికి బుధవారం భూమిపూజ నిర్వహించారు. జగన్నాయకులగూడెం సమీపంలోని వట్టెవాగు చింతలగట్టు సమ్మక్క, సారాలమ్మ జాతరకు పగిడిద్దరాజును ఈ గ్రామంలోని పెనక వంశీయులు ఇంటి నుండి తరలిస్తారు. ఈ క్రమంలో గ్రామ శివారులో పగిడిద్దరాజుకు గుడి నిర్మాణం చేపట్టాలన్న ఆలోచనకొచ్చిన జాతర కమిటీ, పూజారుల కమిటీ ఈ పనులకు శ్రీకారం చుట్టే చర్యలు చేపట్టారు. జాతరలో బుధవారం తిరుగువారం పండుగ నిర్వహించిన సందర్భంగా పగిడిద్దరాజు గుడి నిర్మాణానికి కూడా భూమి పూజ చేసారు. ఈ కార్యక్రమంలో జాతర ప్రధాన పూజారి దారం సిద్ధు, జాతర కమిటీ అధ్యక్షుడు పెనక నాగయ్య, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్లిన తహసిల్దార్‌కు వీడ్కోలు



**గూడూరు, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:** రానున్న లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ప్రభుత్వం చేపట్టిన బదిలీల ప్రక్రియలో భాగంగా గూడూరులో తహసిల్దార్‌గా విధులు నిర్వహిస్తు భద్రాద్రికొత్తగూడెం జిల్లాకు బదిలీపై వెళ్లిన మామిడి అశోక్‌కుమార్‌కు కార్యాలయ సిబ్బంది బుధవారం ఘనంగా వీడ్కోలు పలికారు. ఈమేరకు ప్రస్తుత తహసిల్దార్ శ్వేత ఆధ్వర్యంలో తహసిల్ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అశోక్‌కుమార్ దంపతులను సిబ్బంది, గ్రామస్తులు శాలువాలతో సన్మానించి వీడ్కోలు పలికారు. రెండేళ్ల పాటు తన విధుల నిర్వహణకు సహకరించిన మండల ప్రజలకు అశోక్‌కుమార్ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎన్‌ఓ సుమలతతో పాటు కార్యాలయ సిబ్బంది, విఆర్‌ఎలు పాల్గొన్నారు.

# చైతన్య పాఠశాలలో సైన్స్ దినోత్సవం



**కేసముద్రం, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త :** కేసముద్రం మండల కేంద్రంలోని శ్రీచైతన్య ప్రైవేటు పాఠశాలలో బుధవారం సైన్స్‌దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్‌ను కార్యక్రమానికి విచ్చేసిన మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లం నాగేశ్వర్‌రావు, మాజీ సర్పంచ్ అల్లం రమలు లాంఛనంగా ప్రారంభించారు. పాఠశాల విద్యార్థులు ఈ సందర్భంగా రూపొందించిన సైన్స్ ఎగ్జిబిట్స్‌ను పరిశీలించి అభినందించారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయ బృందం వీరిద్దరిని సన్మానించారు.

### కల్వల పాఠశాలలో....

మండలంలోని కల్వల పాఠశాలలో హెచ్‌ఎం బందారు నరేందర్ ఆధ్వర్యంలో బుధవారం జాతీయ సైన్స్ దినోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా సి.వి రామన్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం విద్యార్థులకు సైన్స్ క్విజ్ పోటీలు, కృత్యపోటీలు, ఉపన్యాస పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు వేముల నాగేందర్, రాగి భిక్షపతి, సి.హెచ్ వెంకటరమణ సర్పయ్య, మాధవి, ఉపాధ్యాయులు తండ సదానందం, ఏకాంబరం, రాజేంద్రచారి, రోజారాణి, రత్నమాల, రాము, వెంకటేశ్వర్లు, బలరాం, లక్ష్మీనారాయణ, ఉదయ్, ఆఫీస్ సబార్డినేట్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి



**గూడూరు, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:** మండలంలోని బొల్లెపెల్లి శివారు వడ్డెరగూడెం వద్ద మంగళవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. పోలీసుల కథనం ప్రకారం బొల్లెపెల్లి శివారు బంచరాయితండాకు చెందిన బానోతు నరేష్, బానోతు రమేష్‌లు రాత్రి 11 గంటల సమయంలో తమ ద్విచక్రవాహనంపై పక్కనే ఉన్న సోమ్లాతండాకు వెళ్లి అక్కడ బానోతు గణపతి ఇంటికి వెళ్లి అతనిని తీసుకొని గూడూరుకు బయలు దేరారు. మార్గమధ్యంలోని వడ్డెరగూడెం వద్ద ద్విచక్రవాహనం అదుపుతప్పి పడిపోయింది. ఈ సంఘటనలో తీవ్రంగా గాయపడిన బానోతు గణపతి (40) అక్కడికక్కడే మృతి చెందగా నరేష్, రమేష్‌లకు తీవ్రగాయాలైనట్లు తెలిపారు. వెంటనే వారిని వైద్య చికిత్సకై తరలించారు. కాగా మృతుడి తండ్రి బొంద్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ సిహెచ్ నగేష్ తెలిపారు.

# కేసముద్రంలో ఘనంగా టైలర్స్‌డే వేడుకలు

**కేసముద్రం, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:** కేసముద్రం టైలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలో టైలర్స్‌డే ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు సోమ విజయ్‌కుమార్, కార్యదర్శి రాయబారపు సురేందర్‌లు సంఘం జెండాను ఎగురవేసారు. కుట్టుమిషన్ సృష్టికర్త విలియం హోవే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెడీమేడ్ దుస్తులు మార్కెట్‌లోకి ప్రవేశించడంతో టైలరింగ్ వృత్తిదారులు ఉపాధి కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. టైలర్ల సంక్షేమం కొరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు గట్ల భిక్షపతి, కీర్తి వీరస్వామి, కొత్తకొండ యాదగిరి, రామగిరి శ్రీనివాస్, రాయబారపు హరికృష్ణ, అడవ రాజు, కీర్తి సమ్మయ్య, కునుమ సాంబమూర్తి, ఎండి పాషా, రఫీ పాల్గొన్నారు.



# గిరిజనుల ఆరాధ్యదైవం సేవాలాల్

### -మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

మరిపెడ,ఫిబ్రవరి28,(ప్రభాతవార్త)



గిరిజనుల ఆరాధ్యదైవం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ అని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బుధవారం ఎంపిడివో కార్యాలయ ఆవరణలో డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ జాటోతు రామచంద్రునాయక్ ఆధ్వర్యంలో సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ముందుగా కార్గిల్‌సెంటర్ నుండి రాజీవ్‌గాంధీ విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం బోగ్‌బండారో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ గిరిజనుల ఐక్యత కోసం నిర్విరామంగా కృషిచేసిన మహనీయుడు సేవాలాల్ మహారాజ్ అని కొనియాడారు. తమ హక్కులను ఐకమత్యంతో సాధించుకోవాలన్నారు. సేవాలాల్ గిరిజనులకు చేసిన సేవలు మరిచిపోలేనివన్నారు. వారిని ఆదర్శంగా తీసుకొని నేటి యువత ముందుకు వెళ్లాలన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను దశలవారిగా అమలు చేస్తామని ఇప్పటికే నాలుగు హామీలు ప్రకటించామని మిగిలిన రెండు త్వరలోనే అమలు చేస్తామన్నారు. బిఆర్ఎస్ నాయకులు తెలంగాణ ప్రజలను మోసం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పొరిక బలరాంనాయక్, ఆదివాసి గిరిజన నాయకుడు బెల్లయ్యనాయక్, రాధా, పెండ్లి రఘువీరారెడ్డి, యుగందర్‌రెడ్డి, రామునాయక్, తహశీల్దారు సైదులు, ఎంపిడివో రేవతి, అంబటి వీరభద్రం, రవీందర్‌రెడ్డి, బట్టునాయక్, విజయ్‌నాయక్, అంబరీష, తాజుద్దిన్, ఐలమల్లు, రవినాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ అధికారుల రాష్ట్ర సంఘం డైరీ, క్యాలెండర్ ఆవిష్కరించిన మంత్రి సీతక్క

ములుగు, ఫిబ్రవరి 28, (ప్రభాతవార్త) :



తెలంగాణ మండల పంచాయతీ అధికారుల రాష్ట్ర సంఘం డైరీ మరియు క్యాలెం డర్‌ను పంచాయతీ రాజ్, గ్రామీణా భివృద్ధి శాఖ మంత్రి సీతక్క ములుగు జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో బుధ వారం ఆవిష్కరించారు. మండల పంచా యతీ అధికారులకు వెహికిల్ అలవెన్సు ఇప్పించుటకు గురించి కోరగా మంత్రి స్పందించి చెల్లించేలా చర్యలు తీసు కుంటామని అన్నారు. ప్రభుత్వ పథకాలను గ్రామీణ ప్రజలకు చేరేలా గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రఘుపతి రెడ్డి, జోన్ కన్వీనర్ సురేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు పాక శ్రీనివాస్, మధుసూదన్, అనిల్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు వీరస్వామి, ప్రకాశ్, ఉపేందరయ్య, మహబూబ్, అలీ, రంగాచారి, రవి, విమల, సాజిదా తదితరులు పాల్గొన్నారు

# మేడారంలో ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు

### -పంచాయతీ కార్యదర్శులు సేవలు మరువలేనివి
### -దుర్వాసన వస్తున్నప్పటికి కార్మికులు చెత్తా చెదారం తొలగింపు
### -ఇంకా నెల రోజుల పాటు సాగే విధంగా ఉన్నాయి

మేడారం, (ప్రభాతవార్త) :



మహాజాతర అనంతరం తిరుగు పండుగ రోజున కూడా పారిశుద్ధ్య పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. రాత్రింపగళ్లు అనకుండా వందలాది మంది కార్మికులు, పంచాయతీ కార్యదర్శులు సేవలందిస్తున్నారు. భక్తులు పడవేసిన వ్యర్థపదార్థాలు దుర్వాసన వస్తున్నప్పటికి భరిస్తూ చెత్తా చెదారాన్ని ట్రాక్టర్‌లలో ఎత్తివేస్తున్నారు. ఈ పనులను నాలుగు టీంల విభజించి డీపీవో వెంకయ్య ఆధ్వర్యంలో డీఎల్‌పీవోలు పనుల పర్యవేక్షణ చేస్తున్నారు. ఈ పారిశుద్ధ్య పనులు తిరుగు పండుగ అయిపోయిన తరువాత కూడా నెల రోజుల పాటు సాగు విధంగా ఉన్నాయంటున్నారు. పారిశుద్ధ్య శాఖ ముఖ్య కార్యదర్శి శైలజారాజన్ మేడారాన్ని సందర్శించి దేవతలను దర్శించు కున్నారు. పనులను పర్యవేక్షణ చేశారు. పనులు బాగున్నాయని పంచాయతీ కార్యదర్శుల సేవలు మరువలేని విధంగా ఉన్నాయన్నారు. కార్మికులు చేస్తున్న పనులను చూస్తే గర్వంగా ఉందని పిస్తుందని అన్నారు. ఉన్నతాధికారులు కూడా పారిశుద్ధ్య పనులను చూసి అభినందించడం ఎంతో గొప్పగా ఉందని అన్నారు.

# నేడు పరకాలలో విజయ సంకల్ప యాత్ర

పరకాల, ఫిబ్రవరి 28, (ప్రభాతవార్త)



ప్రధాని మోది చేపట్టిన అనేక ప్రజా సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా బిజెపి నాయ కులు విజయ సంకల్ప యాత్ర చేస్తున్నారు. ఇందులో భాగంగా నేడు పరకాల పట్టణంలో సాయ ంత్రం 6 గంటలకు విజయ సంకల్ప యాత్ర జరగనుంది. ఈ యాత్రలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పాల్గొన నున్నారు. ఈ సందర్భంగా రానున్న ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలకు దిశా నిర్దేశం చేయ నున్నారు.

# ఇంటర్ పరీక్షల సరళిని పరిశీలించిన జిల్లా కలెక్టర్

ప్రభాతవార్త ప్రతినిధి,జనగామ :




ఇంటర్మీడియట్ పరీక్షల సరళిని బుధవారం జనగామ పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బుధవారం నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభమైన ఇంటర్మీడియట్ పరీక్షలు జిల్లాలో పకడ్బందీగా నిర్వహించుటకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశామని, జిల్లాలో మొత్తం 18పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, మొదటి, రెండవ సంవత్సరం కలిపి 9140మంది విద్యార్థిని విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారని, పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆహ్లాద కరమైన వాతావరణంలో పరీక్షలు వ్రాయుటకు పరీక్షా కేంద్రాలలో విద్యుత్, తాగునీరు, మరుగుదొడ్డు, హెల్త్‌క్యాంపులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాలలో సీసీకెమెరాల పనితీరును పరిశీలించారు. స్క్రైబ్ విధానం ద్వారా పరీక్ష రాసే విద్యార్థినికి అందించిన సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. పరీక్షల సమయంలో విద్యార్థిని విద్యార్థులు ఎలాంటి మానసిక ఒత్తిడిలకు గురికాకుండా ఉండేందుకు టెలీ మానస్ అనే 14416టోల్‌ఫ్రీ నంబర్ ఏర్పాటు చేసినట్లు, అందులో ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ నిపుణులు అందుబాటులో ఉంటారని, ఏదైనా సమస్యలు, సందేహాలు ఉంటే కాల్‌చేసి వివరాలు తెలుసుకోవచ్చని అన్నారు. ఈ తనిఖీల్లో ఆయన వెంట జిల్లా ఇంటర్మీడియట్ అధికారి భైరి శ్రీనివాస్, సెంటర్ ఇన్‌చార్జి సీపీఓ ఇస్మాయిల్, కళాశాల ప్రిన్సిపాల్ ఉన్నారు.

# ఇంటర్ పరీక్ష ప్రశాంతం

### సంస్కృతం పరీక్షలో 726 మంది ఆబ్సెంట్

ప్రభాతవార్త, వరంగల్ :

ఇంటర్ పరీక్ష ప్రశాంతంగా జరిగింది. బుధవారం నుంచి ప్రారంభమై ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్ష ప్రశాంతంగా జరిగిందని డీఐఈవో గోపాల్ తెలిపారు. మొదటి రోజు సంస్కృతం పరీక్షలో 726 మంది గైర్హాజరయ్యారని తెలిపారు. జనరల్ విభాగంలో 19,730 మంది పరీక్ష రాయల్సి ఉండగా 19,089 మంది హాజరయ్యారని తెలిపారు. 641 మంది ఆబ్సెంట్ అయ్యారని చెప్పారు. అలాగే ఒకేషనల్‌లో 982 మంది పరీక్ష రాయాల్సి ఉండాగా 897 మంది హాజరయ్యారని తెలిపారు. 85 మంది ఆబ్సెంట్ అయ్యారని చెప్పారు. ఎవరూ కూడా మాల్‌ప్రాక్టీస్ కాలేదని, ప్రశాంతంగా నిర్వహించామని చెప్పారు.

# ప్రశాంతంగా కొనసాగుతున్న ఇంటర్మీడియట్ పరీక్షలు

మహబూబాబాద్,ఫిబ్రవరి28,(ప్రభాతవార్త)

ఇంటర్మీడియెట్ మొదటి సంవత్సరం వార్షిక పరీక్ష బుధవారం ప్రశాంత వాతావరణంలో కొనసాగింది. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ డేవిడ్ ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల పరీక్షా కేంద్రాన్ని, స్థానిక నలంద కళాశాల పరీక్షా కేంద్రాన్ని సందర్శించి పరిశీలించారు. ఈ సంద ర్భంగా జిల్లా విద్యాధికారి సత్యనారాయణ అదనపు కలెక్టర్‌కు వివరిస్తూ జిల్లాలో మొత్తం 19సెంటర్‌లలో పరీక్షలు జరిగాయని మొత్తం 4935 విద్యార్థులకు గాను 4573మంది విద్యార్థులు పరీక్షకు హాజరైయ్యారని 362మంది గైర్హాజరైనట్లు తెలిపారు.



### బండి సంజయ్‌పై వరంగల్‌లో

# కోడిగుడ్లతో దాడికి యత్నం

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:

బండి సంజయ్ చేపట్టి ప్రజాహిత యాత్రపై కాంగ్రెస్ కార్యకర్తలు కోడిగుడ్లతో దాడికి యత్నించారు. భీమదేవరపల్లి మండలం వంగర గ్రామంలోకి యాత్ర ఎంటర్ కాగానే కాంగ్రెస్ నాయకులు బండి సంజయ్ కాన్వాయ్‌పై కోడిగుడ్లతో దాడి చేశారు. కోడిగుడ్లు యాత్రను కవర్ చేస్తున్న మీడియా చానల్స్ కెమెరాలపై దాడి పగిలిపోయారు. ఈ ఘటనతో బిజెపి కార్యకర్తలు అప్రమత్తం కావడంతో కాంగ్రెస్ కార్యకర్తలు పరారీ అయ్యారు. ఈ దాడిపై బండి సంజయ్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. శాంతియుతంగా ప్రజాహిత యాత్ర చేస్తుంటే కాంగ్రెస్ నాయకులు రెచ్చగొడుతున్నారని సీరియస్ అయ్యారు. బిజెపి కార్యకర్తలు తలుచుకుంటే కాంగ్రెస్ నేతలు గ్రామాల్లో తిరగలేరని వార్నింగ్ ఇచ్చారు. మా సహనాన్ని చేతగానితనంగా భావించొద్దని హెచ్చరించారు. నాపై దాడి చేస్తుంటే పోలీసులు చోద్యం చుస్తున్నారని మండిపడ్డారు. మీ సమక్షంలోనే దాడి చేస్తుంటే ఏం చేస్తున్నారంటూ పోలీసులను ప్రశ్నించారు. కోడిగుడ్లతో దాడి చేస్తున్న వ్యక్తులను కనీసం నిలువరించకపోవడమేంటని నిలదీశారు. అట్లాంటప్పుడు మీ భద్రత నాకు అక్కర్లేదు... వెళ్లిపోవాలంటూ పోలీసులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నా రక్షణ సంగతి మా కార్యకర్తలే చూసుకుంటారని చెప్పారు. కాగా తీవ్ర ఉద్రిక్త మధ్య వంగరలో బండి సంజయ్ ప్రజాహిత యాత్ర కొనసాగింది.

**పోలీసులు అలెర్ట్....**

బండి సంజయ్‌పై దాడి... ఆయన సీరియస్ అయిన నేపథ్యంలో పోలీసులు అలెర్ట్ అయ్యారు. బండి సంజయ్‌పై కోడిగుడ్లు విసిరిన వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన కార్యకర్తలు గజ్జుల సురేష్ దాడికి పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు. అయితే మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ కార్యకర్తలు దుశ్చర్యలకు పాల్పడు తున్నారని బిజెపి శ్రేణులు ఆరోపిస్తున్నారు.

